# తానా పత్రిక

Est. 1977
www.tana.org

## Telugu Association of North America

❖ Volume - 26 ❖ Issue - 6 ❖ July 2018



# *"Creating Equity For The Future"*
## *Since 1982*

We invest in Real Estate.
We take pride in multiplying your assets.
We stand strong on our commitment.
Let us work for you!

***My Heartiest Congratulations and Best Wishes to***

# TANA

***in its efforts to serve the social, cultural and educational needs of the Telugu community in North America and across the world!***



***Chowdary 'Charlie' Yalamanchili***
***President***

**CNC INVESTMENTS LTD LLP**

**4420 FM 1960 West, Suite 224**
**Houston, TX 77068**
**(281) 444-1585 Phone**
**(281) 444-1538 Fax**
**www.cncinvestments.com**
**charliey@cncinvestments.com**

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

Volume-26 Issue-6
July-2018

*Editor*
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy (India)**
Email: kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Satish Vemana**
(703) 731-8367; president@tana.org

*Executive Vice President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; evp@tana.org

*Secretary*
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; secretary@tana.org

*Treasurer*
**Ravi Potluri**
(267) 252-2496; treasurer@tana.org

*Joint Secretary*
**Sreekanth Doddapaneni**
(510) 593-1054

*Joint Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003

*Coordinator, Community Services*
**Sateesh Vemuri**
(925) 989-4536

*Coordinator, Women Services*
**Laxmi Devineni**
(732)822-2493

*Councilor-at-large*
**Vinoz Chanamolu**
(630) 608-0003

*Coordinator, Cultural Services*
**Dr. Rajesh Adusumilli**
(732) 406-6980

*Chairperson, Board of Directors*
**Chalapathi Kondrakunta**
(469) 323-8789

*Chairperson, Foundation*
**Niranjan Srungavarapu**
(248) 342-6872

*Immediate Past President*
**Dr. V. Chowdary Jampala**
(937) 475-7809

*Regional Coordinators*
**Lakshminarayana Surapaneni**
Canada - (519) 496-6500
**Mallikarjuna Vemana**
Appalachian - (646) 824-3349
**Raghudeep Meka**
Capital - (804) 490-3171
**Nagaraju Nalajula**
Mid-Atlantic - (973) 610-4385
**Harish Kolasani**
Midwest - (847)-890-3828
**Viswanath Nayunipati**
New England - (518) 951-9989
**Vidya Garapati**
New York - (732) 997-9193
**Sunil Pantra**
North - (248) 469-2349
**Rajendra Lodhisetty**
North Central - (612) 325-8488
**Chandrika Nimmagadda**
Northwest - (503) 810-2510
**Srinivas Sanga**
Ohio Valley - (614) 893-3810
**Vijay Kommineni**
Rocky Mountains - (480) 747-0348
**Seshu Babu Enturu**
South Central - (314) 583-5380
**Bharath Maddineni**
Southeast - (678) 772-1681
**Sugan Chagarlamudi**
Southwest - (972) 393-3680
**Madhu Ravela**
West - (832) 771-6464

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________________

Email Address:_________________________ Phone:__________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: _________________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# TANA FOUNDATION



**Dr. Prasad Nalluri**
*Chairman*

I am fortunate and would like to do something for the less fortunate

**TANA Foundation**



**Srinivas Lavu**
*Secretary*



**Ramakanth Koya**
*Treasurer*



**Hema C Kanuru**
*Joint Secretary*



**Niranjan Srungavarapu**
*Trustee*



**Anil Lingamaneni**
*Trustee*



**Dilip Kuchipudi**
*Trustee*



**Anil Kumar Veerapaneni**
*Trustee*



**Sasikanth Vallepalli**
*Trustee*



**Sivaram Yarlagadda**
*Trustee*



**Srinivasa Rao Mandava**
*Trustee*



**Ravi Mandalapu**
*Trustee*



**Satish Vemana**
*Ex-Officio, President*




ముఖచిత్రం, చివరిపేజీ ఫోటోలు
శ్రీ అట్లూరి




Digital Class Room Project
10



సిపిఆర్ అవగాహనా కార్యక్రమం
15



2018 తానా మహాసభలు
11



మనవాళ్లు
32



మోటార్‌బైక్ పై యూరోలాగ్
16

నటరూప రాక్షసుడు
34




## ఇంకా...


TANA Foundation Donation Form ... 04

TANA Foundation ... 05

Editorial ... 07

President Message ... 08

కథ: వీరిగాడి వలస
- ఎస్. నారాయణస్వామి ... 20

కొసరి పాటల కొసరాజు
- చంద్రహాస్ ... 28

నాకు నచ్చిన కవిత: వీడ్కోలు
- రవి వీరెల్లి ... 41



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకి జూలై 4 స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

ఇది అచ్చంగా అయిదో సంచిక.

పత్రిక బావుందంటూ ఎంతోమంది ఈ మెయిల్స్ పంపారు. పంపుతున్నారు కూడా. అందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు.

ప్రతీ నెలా 'మనవాళ్ళు' శీర్షికన వివిధ కళల్లో ప్రావీణ్యత లేదా నైపుణ్యం సంపాదించిన వారి గురించి ప్రచురిస్తున్నాము.

సినిమా విమర్శకుడిగా పేరున్న శ్రీ అట్లూరి మంచి ఫోటోగ్రాఫర్ కూడా. ఆయన తీసిన ఫోటోలు ఫేస్‌బుక్‌లో విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయి. ఇటీవల ఆయన తీసిన కొన్ని ఫోటోలు ఈ సంచికలో 'మనవాళ్ళు' శీర్షికలో ప్రచురిస్తున్నాము. ముఖచిత్రం, చివరిపేజీ ఫోటోలు కూడా ఆయనవే.

మీకు తెలుసున్న ఎవరినైనా పరిచయం చెయ్యాలనుకుంటే వివరాలతో మాకు ఈమెయిల్ పంపండి. పిల్లలైనా, పెద్దవారైనా అభ్యంతరం లేదు. కానీ వారు ఏదో అంశం మీద ఖచ్చితంగా ప్రావీణ్యత కలిగి ఉండాలి.

ఈ నెల ప్రముఖ చలనచిత్ర నటుడు ఎస్.వి. రంగారావు శత జయంతి. నటన విషయంలో ఆయన సినిమాలు పాఠ్యాంశాలు. ఆయన తెలుగు వాడవ్వడం మనందరికీ గర్వకారణం. ఆయన గురించి ఒక ప్రత్యేక వ్యాసం ప్రచురిస్తున్నాం.

మీరూ ఈ పత్రిక చదవండి. పదిమందితోనూ చదివించండి.

సాయి బ్రహ్మానందం

acer data labs inc.

*Bright Minds ...... Ace Performances!!!*

## Why Acer Data Labs Inc

- Extensive industry expertise
- Innovation in Operations Synergistic work culture
- Committed to employee development
- Effective and timely communications
- Client Focused – we listen and respond to their needs
- Ethics – a basic tenet – as we say, we do!
- Collaboration with Vendors & Partners - strength of alliances
- 24 Hr Issue Resolution – to Employees,to Clients
- Mutual Success - when our clients/employees grow, we grow, helping us all to reach new heights
- Business controls is everyone's responsibility
- Proven Track record of 100% placements

Knowledge+Competency+Spirit

... Our math for your edge

## About Acer Data Labs Inc

Headquartered in Novi, MI, Acer Data Labs Inc Inc is a certified global IT Services and Solutions Company operating out of 2 locations worldwide in US and Asia. Acer Data Labs Inc has 2 offshore development centers in the India (Bangalore, Hyderabad) an off site Development and Training facility in Detroit, MI.

## Capabilities

A company genuinely on the fast track, Acer Data Labs Inc provides advanced information technology solutions and consulting services to a host of corporate clients in the Banking, Finance, Insurance, Telecom, Health-care, Manufacturing & Utilities, Retail & Distribution and Government sector. Acer Data Labs Inc provides its customers several delivery options such as onsite, offsite, near shore and offshore, to pick and choose from, depending on their internal goals and objectives.

So whether it means configuring or customizing or implementing & supporting applications, Acer Data Labs Inc has just the crucial configuration – the bandwidth, the people, the attitude - to give you that demonstrable edge.

We have many ongoing and new projects across the US and are looking for experienced/ non-experienced (Training is offered) IT professionals for the same.

## We need professionals specializing in:

.Net, SharePoint, Java, AWS, Tibco, Salesforce, Adobe AEM, DevOps, Teradata, DataStage, WebSphere, WebLogic. We are also organizing training for H1B transfers and OPT/CPT candidates at our training locations in US – Detroit, MI. In case you feel the need to undergo training prior to starting work, please go through the information below

We encourage candidates with Masters Degree in any branch of Engineering/ Technology to apply. Registration starts now at our corporate office.

The training duration may vary from 2 weeks– 6 weeks depending on the technology opted for. The training includes paid accommodation and living expenses, and well designed curriculum, certifications, Interaction with certified trainers, Mock interviews, lab support, Real time simulated projects and 24x7 Backend support.

## Training frame work:

- Certified trainers
- Certifications
- 24X7 Backend support
- Real time projects
- Mock interview sessions
- Lab support
- Paid expenses

**To learn more, visit us at www.acerdatalabs.com or contact Ph: 571-606-9919,**
Email:hr@acerdatalabs.com
43155, Main St, Suite 2212C–2, Novi, MI 48375
Copyright © 2010 Acer Data Labs Inc Inc.

Acer Data Labs Inc.



# President's Message

**SATEESH VEMANA**
*President*

తానా సభ్యులకూ, కార్యకర్తలకీ, పత్రిక పాఠకులకీ నమస్కారం!

అమెరికాలో ఉన్న తెలుగువారందరూ జూలై 4 ఇండిపెండెన్స్ డే ఉత్సాహంగా జరుపుకున్నారని ఆశిస్తున్నాను.

తానా అన్నది ఒక వ్యక్తి కాదు. నలభయ్యేళ్ల చరిత్ర గలిగిన సంస్థ. ఎన్నో ఏళ్లుగా పలు సేవా కార్యక్రమాలు ఇక్కడ అమెరికాలోనూ, అక్కడ తెలుగు రాష్ట్రాల్లోనూ నిర్వహిస్తూనే ఉన్నాం.

ఈసారి తానా ఫౌండేషన్ చైర్మన్ డా॥ ప్రసాద్ నల్లూరి ఆధ్వర్యంలో *Indian Resuscitation Council* వారి సౌజన్యంతో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లో ఒక విన్నూత్న కార్యక్రమం నిర్వహించబోతోంది. అది పదో తరగతి విద్యార్థులకు సి.పి.ఆర్. శిక్షణ ఇవ్వడం. దీనికి మీ అందరి ప్రోత్సాహమూ, సహాయ సహకారాలూ కావాలి.

ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు పత్రికలో పొందుపరిచాము. మీరు పాల్గొనండి. పదిమందికీ చేరవేయండి.

అమెరికాలో తెలుగువారికి ఏ సహాయ సహకారాలు కావాలన్నా తానా ముందుంటుందని సగర్వంగా చెప్పగలను.

ఇది ఏ ఒక్కరి వలనా అయ్యే పని కాదు; వంద చేతులు కలిస్తే వెయ్యి ఏనుగుల బలం.

మీ అందరికీ మరోసారి ధన్యవాదాలూ తెలుపుతూ –

మీ
సతీష్ వేమన



# Digital Class Rooms Project



"The future of the world is in the classrooms of today."

TANA is extremely happy to associate with AP Janmabhoomi, a flagship initiative by the Andhra Pradesh government for the comprehensive development of schools in the state. We feel immense pride and joy in being able to contribute to Hon'ble CM Sri Nara Chandrababu Naidu's visionary plan for the development of educational sector in the state of Andhra Pradesh. We plan to support this project ahead in it's journey and hope to see a day when all the government schools in the state are having digital facilities.





# 2018 తానా మహాసభలు @ వాషింగ్టన్ డిసి



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 22వ ద్వైవార్షిక మహాసభలకు 2019 జూలై 4, 5, 6 తేదీలలో వాషింగ్టన్ డీసీలోని వాషింగ్టన్ కన్వెన్షన్ సెంటర్ వేదిక కాబోతోంది. ప్రవాస తెలుగు సంఘాల్లో మొదటిది, పెద్దది అయిన తానా అంగరంగ వైభవంగా ప్రతి రెండేళ్ల కొకసారి జరుపుకునే మహాసభలకు 12 సంవత్సరాల తర్వాత మళ్లీ వాషింగ్టన్ డీసీ ఆతిథ్యం ఇవ్వబోతోంది. ఈమేరకు జూన్ 15వ తేదీన తానా అధ్యక్షులు సతీష్ వేమన మరియు కార్యవర్గ బృందం వాషింగ్టన్ డీసీలో వాషింగ్టన్ కన్వెన్షన్ సెంటర్ అధికారులతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా తానా అధ్యక్షులు సతీష్ వేమన మాట్లాడుతూ గడచిన కొద్ది నెలలుగా వాషింగ్టన్ డీసీలో మళ్లీ తానా మహాసభలు ఏర్పాటు చెయ్యాలని తీవ్రంగా కృషి చేసినట్లు తెలిపారు. ఈ మహాసభల నిర్వహణలో పాలుపంచుకోవటానికి వాషింగ్టన్ డీసీ తెలుగు కమ్యూనిటీ చాలా ఉత్సాహంతో ఎదురు చూస్తోందని అందరి సహకారంతో తానా ప్రతిష్ఠ మరింత పెంచేలా తెలుగు బాషా సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా నభూతో నభవిష్యత్ అనే విధంగా మహాసభలు నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరామ్, తానా బోర్డు చైర్మన్ చలపతి కొండ్రకుంట, తానా ఫౌండేషన్ చైర్మన్ డా॥ ప్రసాద్ నల్లూరి, మాజీ బోర్డు చైర్మన్ డా॥ నరేన్ కొడాలి, 2007 తానా మహాసభల కన్వీనర్ డా॥ హేమప్రసాద్ యడ్ల, తానా కోశాధికారి రవి పొట్లూరి, డా॥ వెంకట్రావు మూల్పూరి, తానా ఫౌండేషన్ కోశాధికారి రమాకాంత్ కోయ, ట్రస్టీ రవి మందలపు, క్యాపిటల్ రీజియన్ ప్రాంతీయ కోఆర్డినేటర్ రఘు మేకా, గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సంఘం అధ్యక్షులు సత్యనారాయణ మన్నే, రామ్ చౌదరి ఉప్పుటూరి తదితరులు పాల్గొన్నారు.









TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# TANA FOUNDATION

To Share To Care and To Serve the Needy



Dr.Prasada Nalluri
( TANA Foundation Chairman)



Satish Vemmana
( TANA President)

# CPR

(CardioPulmonary Resuscitation)

## ట్రైనింగ్ ప్రోగ్రామ్

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న అన్ని పాఠశాలల

10వ తరగతి విద్యార్థులకు సి.పి.ఆర్ పై అవగాహన కల్పించేందుకు

## తానా

చేయదలచిన కార్యక్రమం

**Contact : Program Organizers**

Srinivas Lavu
(770) 329-5642

Dr. Lokeswar Rao Edara(MD)
(269)-209-7235

Ram Chowdary Upputuri
(203)-451- 4077

A simple technique, CPR, done by the bystander can save a life
Every minute chances of survival decrease by10%
Trend of increasing cases in our community



# సిపిఆర్ అవగాహనా కార్యక్రమం




***'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నది ఒకప్పటి నానుడి.***

***'ఆరోగ్యమే మన ఆస్తి' అన్నది ఈ కాలం పలుకుబడి.***

ముఖ్యంగా నేటితరం యువతకు ఆరోగ్యం ఎడల అత్యవసరం సమయాలలో ఎలా స్పందించాలో తెలియచేయడం అవసరం.

ఎంతోమంది గుండెపోటు వచ్చి హఠాత్తుగా కూలబడిపోవడం చూస్తూనే ఉంటాం. అటువంటి వారికి తక్షణ సహాయం అంటే CPR (Cardio Pulmanary Resuscitation) చేయగలిగే పద్ధతి తెలిస్తే వెంటనే మనిషి ప్రాణం కాపాడడం సులభం.

తానా ఫౌండేషన్ విద్యార్థులకి ఈ విషయంలో పలురకాలుగా సహాయం అందిస్తున్నారు. ఈసారి వారితో ఒక కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిస్తున్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు సి.పి.ఆర్ పై అవగాహన కల్పించే కార్యక్రమం ఒకటి చేపట్టారు.

ఈ కార్యక్రమానికి సంధాత తానా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ నల్లూరి. ఈ కార్యకరమాన్ని Indian Resuscitation Council వారి సౌజన్యంతో తానా ఫౌండేషన్ ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లో నిర్వహించబోతోంది.

సి.పి.ఆర్ చర్యతో మనిషిని ప్రాణహాని నుండి రక్షించవచ్చు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులకు సి.పి.ఆర్ గురించి అవగాహన కలగచేయడం, తర్ఫీదు ఇవ్వడం.

ఇలా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడానికి రెండేళ్ల కాలం పడుతుంది. తరువాత పోలీసులకు, మిగతావారికీ ఇవ్వాలన్నది మరో ధ్యేయం.

ఈ కార్యక్రమం నిర్వహించడానికి స్కూలుకి $100 అవసరం పడుతుంది. ఇప్పటికే ఎంతోమంది విరాళాలు ఇచ్చారు. చాలామంది ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఒకరిద్దరితో అయ్యేవి కావు. ఎంతోమంది ఆర్థిక సహాయం కావాలి.

ప్రతీ జిల్లాకీ మనిషిని పోలే పది మనిషిబొమ్మ రూపాలూ (mannequin) కావాలి. ఆరు నుండి ఎనిమిది మంది వరకూ శిక్షకులు అవసరం. వీటన్నింటికీ అందరి సహాయ సహకారాలు కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో ఆంధ్రా, తెలంగాణా ప్రభుత్వాలని కూడా భాగస్వాములు చేయాలన్నది మరో ఆలోచన. అలాగే స్వచ్ఛంద సేవాసంస్థలు, వ్యాపార సంస్థల సౌజన్యం చేయాలన్నది మరో సంకల్పం.

"ఈ కార్యక్రమానికి మీ అందరి ప్రోత్సాహమూ, సహాయ సహకారాలు అవసరం. ముఖ్యంగా మీ ఆశీర్వాదం" అని తానా ఫౌండేషన్ చైర్మన్ డా.ప్రసాద్ నల్లూరి కోరుతున్నారు.

ఈ కార్యక్రమం దిగ్విజయం చేయాల్సిన బాధ్యత మీదీ, మాదీ, మనందరిదీ.




# మోటర్ బైక్ పై
# యూరోలాగ్

శ్రీ బసాబత్తిన

**ముస్తఫాకేమల్పాసా**

ఉదయం నిద్ర లేచి చూస్తే మా హోటల్ ముందు ఒక పాడుబడిన కోటలాంటి ఇళ్లు. చెక్క, రంగు రంగుల అద్దాల కిటికీలతో చాలా అందంగా ఉంది. ఒకప్పుడు బాగా బతికిన కుటుంబం అక్కడ ఉండేదేమో?

ఈ ఊరి పేరు ముస్తఫాకేమల్పాసా, భలే తమాషాగా ఉంది. మన నాయుడుపేట, సూళ్లూరుపేటలాగే ఉంది. ఊరికి స్వాగతం పలుకుతూ పెద్ద వాగు, మధ్యలో బజారు వీధి, చుట్టుపక్కల ఇళ్లతో మన ఊరిలాగే ఉంది. మేము ఉన్న హోటలు కూడా ఎవరిదో ఇళ్లు. పాత చెక్క, కిటికీలకి పరదాలతో చరిత్రని మాకు చెప్పాలని తహతహపడుతుంది.

ఈ ముస్తఫాకెమల్పాసా ఊరు టర్కీలో మర్మారా ప్రాంతంలో ఉంది.

ముస్తఫాకెమల్పాసా నది ఈ ఊరి మీదుగా ప్రవహిస్తుంది కాబట్టి ఆ ఊరికి ఈ పేరు వచ్చిందంటారు.

అతి పురాతనమైనది ఈ వూరు. పురాతన గ్రీకులనాటి కాలంలో దీన్ని కిర్మస్తి అనేవారట. క్రీస్తు శకం 300 ఏళ్లనాటి చరిత్ర వుంది. దాదాపు వందేళ్ల క్రితం అంటే 1920 ప్రాంతాల్లో గ్రీకులకీ, టర్కీ వాసులకీ జరిగిన యుద్ధంలో ఈ వూరు చాలా భాగం నాశనం అయ్యిందిట. తరువాత ముస్తాఫా కెమాల్ నేతృత్వంలో జరిగిన స్వాతంత్ర్య యుద్ధం జరిగింది. అతని సంస్మరణ గుర్తుగా ఈ ఊరికి ముస్తఫాకెమల్పాసాగా మార్చారు.

మేమున్న హోటలుకి కుడిపక్క ఒక సాధారణ ఇల్లు. ఇంటి ముందు తెల్ల కారు. దగ్గరకి వెళ్లి చూస్తే టాటా ఇండికా! నాకు చాలా ఆశ్చర్యం వేసింది. కారు ఫోటోలు తీసుకుంటూ ఉండగా ఇంట్లో నుండి ఒక కుర్రవాడు వచ్చి, "ఇది మా తాత కారు. ఇంతకు ముందు ఒక ఇండికా కారు వాడారు. అది పాడవగానే మళ్లీ ఇంకొక ఇండికా కొన్నారు. మా తాతకి ఈ కారంటే చాలా ఇష్టం!" అని చెప్పాడు.

నేను నాష్ విల్లో ఉన్నపుడు మా అపార్ట్మెంట్ పక్కన సూడాన్ కుటుంబం ఉండేది. 'నాకు ఇండియా నుండి ఒక టాటా లారీ కావాలి,' అని అడిగేవాడు. 'మా దగ్గర టాటా లారీలకి మంచి డిమాండ్ ఉంది,' అని చెప్పేవాడు.

టర్కీలో కూడా టాటా వాహనాలకి మంచి డిమాండ్ ఉన్నట్లుంది.

ముందుగా మేము అనుకున్న ప్రకారం నిన్న రాత్రికి ఇస్తాంబుల్ చేరుకోవాలి. ఎందుకంటే ఆరోజు సాయంత్రం మేము తిరిగి జర్మనీ వెళ్లాలి. ముంబయ్ నుండి రాము భార్య మమ్మల్ని ఇస్తాంబుల్లో కలుస్తుంది. రాముతోపాటు టర్కీకి రాకుండా ఈ







నాలుగు రోజులు కుటుంబంతో కలవడానికి ఆమె ఒక్కతే ముంబయ్ వెళ్లింది. రాత్రి పడుకోబోయే ముందు రాము, "నేను ఉదయాన్నే లేచి ఒక్కడినే ఇస్తాంబుల్ వెళ్తాను. మీరు నిదానంగా రండి," అని చెప్పాడు. ఇస్తాంబుల్ నుండి బయటకు పోవాలంటే మర్మార సముద్రం మీద ఫెర్రీలో వెళ్లచ్చు, లేక ఒస్మాన్ గాజీ బ్రిడ్జి మీద వెళ్లచ్చు. మేము వచ్చేటపుడు బ్రిడ్జి మీద వచ్చాము. వెళ్లేటపుడు ఫెర్రీలో వెళ్దామను కున్నాం.

వీటన్నిటిలో ఏదీ కుదరలేదు!

ఈ ముస్తఫాకెమల్పాసా నదీతీరాన సుక్తు వాటర్ ఫాల్స్ ఉన్నాయని చదివాను.

వెళ్లాలనుకున్నాం కానీ, మర్నాడు ఇస్తాంబుల్ వెళ్లి తీరాల్సి ఉండటంతో చూడకుండానే వచ్చేశాం.

'అనుకున్నదొక్కటి, అయినది ఒక్కటి... బోల్తా కొట్టిందిలే బుల్ బుల్ పిల్లా...' పాట పాడుకుంటూ ముస్తఫాకేమల్పాసా దాటేశాము.

ఉదయం బయలుదేరిన మేము మధ్యాహ్నానికి ముందు ఇస్తాంబుల్ చేరుకున్నాము. సిటీ ట్రాఫిక్ దాటుకుంటూ బైకు రెంటల్ దగ్గరకి చేరుకున్నాము. బైకు మీదా మా సామాన్లన్నీ దించుకుంటూ అప్ప గింతలు మొదలుపెట్టాము. రెంటల్ సిబ్బంది బైకు చెక్ చేసుకుంటూ ఒక్కొక్కరి బిల్లులు తయారుచేస్తూ ఉన్నారు. మేమందరమూ అక్కడ మా సూట్ కేసులు వదిలి వెళ్లాము. వాటిని తీసుకుని అందులో మా సామాను నింపేశాము.

ఇక్కడ మొదలయింది పెద్ద డ్రామా. నా సూట్ కేసులో నేను కొంత లగేజ్ వదిలాను. ఇపుడు అందులో ఏమీలేవు! మీరు ఇచ్చినపుడు అలాగే ఉంది, మీ సామానుతో మాకేమి పని అని సిబ్బంది వాదించారు. హైదరాబాదు అయినా, ఇస్తాంబుల్ అయినా ఎక్కడా ఇదే గొడవ!

'నా సామాను దొబ్బేశారు,' అని నాకనిపించింది. అందులో కొన్ని టీ షర్టులు, ఒక జాకెట్ ఉండచ్చు. 'పోయినా ఫరవాలేదు,' అని నిట్టూర్పు విడిచేశాను.

రెంటల్ కంపెనీ యజమాని కూడా నాతో, "మీ సామాను మేము తీసుకోము," అని మెత్తగా చెప్పాడు.

డాలస్ నుండి మ్యూనిచ్ చేరుకున్నపుడు నా సామాను, ఫరూఖ్ సామాను విమానాశ్రయంలోని సామాను భద్రపరచుకునే గదిలో దాచుకున్నాం. ఇదే విషయాన్ని ఫరూఖ్ నాకు గుర్తుచేశాడు.

కాకపోతే ఈ నాలుగురోజుల ప్రయాణంలో ఆ విషయమే మర్చిపోయాను. సిబ్బందికి క్షమాపణ చెప్పుకుని సూటుకేసులో సామాను సర్దుకున్నాను. నా నో ఎంట్రీ టిక్కెట్ గురించి చెప్పాను. "వాళ్లకి కట్ట వలసిన డబ్బులు ఇచ్చేస్తే మేము చూసుకుంటాము," అన్నారు.




నా డ్రామా అయిపోయింది, ఇక రాము డ్రామా మొదలయింది.

"నాకిచ్చిన బైకు చాలా ఇబ్బందిపెట్టింది, హేండిల్ వైబ్రేషన్స్ బాగా వస్తుంది. ప్రయాణంలో బాగా ఇబ్బందిపడ్డాను," అని చెప్పాడు. పాపం, రెంటల్ కంపెనీవారు అతనికి బిల్లులో కొంచెం రాయితీ ఇచ్చి చల్లపరిచారు.

ముగ్గురం బైకులు అప్పగించి, బిల్లు చెల్లించి బయటపడ్డాము. మాకు మ్యూనిచ్ వెళ్లడానికి నాలుగు గంటల సమయం ఉంది. ఈ నాలుగు గంటలు ఇస్తాంబుల్ చూద్దామని బయలుదేరాము. మా సామానంతా టాక్సీలో వేసుకుని మమ్మల్ని కాసేపు ఊరు తిప్పి తర్వాత విమానాశ్రయంలో దింపెయ్యమని టాక్సీ డ్రైవరుతో చెప్పాము.

బ్లూ మసీదు దగ్గర రాము భార్య సానియాని కలిశాము. అమె మా కోసం ముంబై నుండి వడాపావ్, సమోసా, స్వీట్లు తీసుకువచ్చారు. నలుగురం వాటిని తినేసి మసీదు చూడడానికి బయలుదేరాము.

బ్లూ మసీదుని సుల్తాన్ అహ్మద్ మసీదు అని కూడా అంటారు. ఇస్తాంబుల్‌లో ఇది తప్పక చూడాల్సిన మసీదు. ఈ మసీదుని **1609, 1616** మధ్యలో సుల్తాన్ అహ్మద్ పరిపాలిస్తున్నపుడు నిర్మించారు.

మసీదులోకి వెళ్లే ముందు అందరూ తమ కాళ్లు, చేతులు శుభ్రంగా కడుక్కుని లోపలకి వెళ్లాలి. లోపల విశాలమైన పెద్ద గది. మసీదు పై కప్పు ఆకాశాన్ని అంటుతుందేమో అనిపిస్తుంది. సిరామిక్ టైల్స్‌తో, రకరకాల గాజు అద్దాలతో, కళ్లు మైమరిపించే షాండ్లియర్స్‌తో మసీదు లోపల చాలా అద్భుతంగా ఉంటుంది. గోడల మీద అంతా ఖురాన్ రాసి ఉంటుంది. నేను షార్ట్స్ వేసుకుని వెళ్లడంతో దూరం నుండి ప్రార్థనలు చేసుకోవలసి వచ్చింది.

మసీదు బయట అరస్తా బజార్ ఉంటుంది. ఇక్కడ రకరకాల అంగళ్లు ఉంటాయి. హైదరాబాదులో అబిడ్స్ పక్కన గల్లీలలో ఉండే అంగళ్లులాగా

ఉన్నాయి. ఏది కావాలన్నా కొనుక్కోవచ్చు. మద్రాసులో బర్మా బజారులాగా షాపు యజమానులు, 'మా షాపుకి రండి,' అని పిలుస్తూ ఉంటారు. రాము, సానియా రకరకాల టీ పొడులు కొనుక్కున్నారు. నేను, ఫరూఖ్ రెండు స్వీట్ బాక్సులు కొనుక్కున్నాము.

షాపు యజమానులు మమ్మల్ని చూసి మేము పాకిస్తాన్ నుండి వచ్చామనుకున్నారు. కాదు, మేము భారతదేశం నుండి వచ్చామని చెప్పాము.

ఒక షాపులో కస్టమర్లకి టర్కీ సుల్తాన్ బట్టలు వేసి ఫోటోలు తీస్తారు. నాకు వేషం వేసుకోవడం అంటే బాగా ఇష్టం. ఈ విషయం ఫరూఖ్‌కి కూడా తెలుసు. టర్కీ సుల్తాన్‌లాగా సింహాసనం మీద కూర్చోపెట్టి కొన్ని ఫోటోలు తీశారు. తర్వాత హుక్కా తాగుతూ కొన్ని, ప్రకటన చేస్తూ కొన్ని ఫోటోలు తీశారు. వాటన్నిటినీ సీడీలో కాపీ చేసి నాకు ఇచ్చారు.

ఈ బజారులో తిరుగుతూ ఉండగా ఒక తమాషా జరిగింది. నా మెడలో ఉన్న హనుమంతుడి గద చూసి ఒకతను నన్ను, 'బాహుబలి,' అన్నాడు. అతను బాహుబలి సినిమా చూశాడట.

ఆహా... మన బాహుబలి గురించి ప్రపంచమంతటా తెలిసిపోయింది! అని గర్వపడ్డాము.

మా టాక్సీ డ్రైవర్ మమ్మల్ని తొందరగా విమానాశ్రయంలో దించెయ్యాలని ఆవేశపడుతున్నాడు. మేము మాత్రం వీలయినంతవరకు చూద్దామని అటూ, ఇటూ తిరుగుతున్నాము. మాకు టోప్కాపీ పాలెస్ చూడాలని ఉంది అంటే అది చాలా దూరం, మనకి కుదరదు




అన్నాడు. మాకు వెళుతున్న దారిలోనే పాలెస్ కనపడింది. కాసేపు పాలెస్ చూసి వెళ్దామని కోరితే బలవంతంగా టాక్సీ తిప్పాడు.

15వ శతాబ్దంలో ఒటోమన్ సుల్తాన్ ఈ పాలెస్ లోనే ఉండేవాడు. ఈ పాలెస్‌ని కొత్త పాలెస్ అని కూడా అంటారు. 19వ శతాబ్దంలో ఈ పాలెస్‌ని టాప్ కాపీ అని పేరు పెట్టారు. టాప్ కాపీ అంటే ఫిరంగి తలుపు అని అర్థం. పాలెస్ ఆవరణలో అందమైన పూలతోటలతో చాలా ఆహ్లాదంగా ఉంది. ఎక్కువ సమయం లేకపోయేసరికి పాలెస్ పూర్తిగా చూడకుండా బయటపడ్డాము.

విమానాశ్రయంలోనే రాత్రి భోజనం పూర్తి చేసుకుని మ్యూనిచ్ బయలుదేరాము. మ్యూనిచ్ విమానాశ్రయంలో మేము దాచుకున్న సామాను తీసుకుని బస్సులో హోటల్ చేరుకున్నాము. హోటల్ లాబీలోనే డాలస్ నుండి వచ్చిన మిగతా బైకర్లందరూ బాతాకానీ చేస్తూ కనిపించారు.

రేపటి నుండి మొదలవబోతున్న మా యూరప్ ప్రయాణం గురించి అందరూ ఆసక్తిగా కబుర్లు చెప్పుకుంటున్నారు. మాకంటే ఒకరోజు ముందు మ్యూనిచ్ చేరుకున్నవారు తాము ఉదయం నుండీ తిరిగిన ప్రదేశాల గురించి చెప్పారు. బాబీ కుటుంబం మాతో పాటూ డాలస్ నుండి మ్యూనిచ్ వచ్చారు. వాళ్లు టర్కీ రాకుండా నాలుగు రోజులు ఇటలీ తిరిగి వచ్చారు.

రేపు ఉదయాన్నే మ్యూనిచ్ సిటీలో మోటార్ సైకిళ్లు రెంట్ చేసుకోవాలి. మా హోటల్ నుండి సిటీకి గంట పైగా ప్రయాణం. హోటల్ షటిల్ మమ్మల్ని రెండు విడతలుగా అక్కడకి తీసుకువెళ్తామని చెప్పారు. రెంటల్ షాపు సరిగ్గా ఉదయం తొమ్మిదికి తెరుస్తారు. అంటే మేము ఎనిమిదికి బయలుదేరితే తొమ్మిదికి చేరుకోగలం.

నాలుగు రోజుల టర్కీ యాత్ర ఒక ఎత్తు! రేపటి నుండి మొదలవబోయే వారంరోజుల యూరప్ యాత్ర మరో ఎత్తు!!

(సశేషం)

కథ



# వీరిగాడి వలస

## ఎస్. నారాయణస్వామి

రాఘవరావు ఇల్లు తాళం పెట్టి బయటికొచ్చి సరస్సు వేపు నడుస్తున్నాడు. కొన్ని పదుల ఎకరాల మీద విస్తరించిన ఆ కాండొమిన్యం కాంప్లెక్సుకి కేంద్ర బిందువులా ఒక చిన్న సరస్సు . ఆ సరస్సుని చుట్టి ఒక కాలిబాట. ఆ కాలిబాట మీద సరస్సు ఒడ్డున అక్కడక్కడా కొన్ని బెంచీలు. రాఘవరావు సరస్సుని సగం చుట్టి వచ్చి ఒక బెంచీ మీద చతికిలబడ్డాడు.



అంతటా నిశ్శబ్దం. ఆ చోటంతా నిర్మానుష్యం. లోపలా బయటా ఒంటరితనం. ఇంతలో రన్నింగ్ డ్రెస్‌లో ఒకామె కొద్దిగా వగరుస్తూ అతని పక్కనించి పరిగెత్తుకు వెళ్లింది, వెళుతూనే ఒక 'హాయ్' అతని వేపు విసిరేసి. ఆమె చూడ్డానికి కొంత ఇండియన్‌లా ఉన్నది కాని, ఆమె జుట్టూ, బిగుతైన రన్నింగ్ డ్రెస్‌లో అథ్లెటిక్‌గా కనిపిస్తున్న శరీరమూ చూసి ఆమె ఇండియన్ కాకపోవచ్చునని అనిపించింది. వయసు నలభై ప్రాంతాలో ఉండొచ్చుననుకున్నాడు కానీ ఖచ్చితంగా ఇంత అని నిర్ధారించుకోలేకపోయాడు. ఇంతలో ఆమె పరిగెత్తుకుంటూ వెళ్లేపోయింది. మళ్లీ ఒంటరితనం.

ఉద్యోగంలో ఉండగా ముప్పై ఐదేళ్ల పాటు ఎంత బిజీగా ఒక అంతర్జాతీయ మానవ సముద్రంలో మునిగిపోయి గడిపిన జీవితం. అలాంటి ఉద్యోగ జీవితం తరవాత మరెవరికైనా అయితే ఒంటరితనం మీద వ్యామోహం ఏర్పడుతుందేమో. కానీ తనకి రిటైరైన దగ్గర్నించి పిచ్చెక్కినట్టుగా ఉంది. ఉద్యోగం మీద వ్యామోహం లేదు, డబ్బు అవసరం అసలేలేదు. కానీ పొద్దస్తమానం కావల్సింది మనుషుల్తో ఇంటరాక్షన్. ప్రేమా అవగాహనా పెద్దగా లేని తన వైవాహిక జీవితం భార్య మరణంతో ముగిసినప్పుడు ఏమీ లోటు అనిపించలేదుకానీ తనకీ ప్రపంచానికీ వారధిగా ఉన్న ఉద్యోగం ముగిసిపోయాక ఆ లోటు పూడ్చలేనిదిగా కనిపిస్తోంది. ఒంటరితనం ఇంత భయంకరంగా ఉంటుందని తనకెప్పుడూ తట్టలేదు. ఇక కొడుకూ కోడళ్ల బలవంతం మీద అమెరికా వచ్చాక, ఇంతకు ముందెప్పుడూ గట్టిగా లేని కుటుంబ బంధాన్ని పోనీ ఇప్పుడైనా ధృఢపరుచుకుందామన్న ఆశ. ఇక్కడికి వచ్చాకగానీ అదెంత దురాశో తెలిసి రాలేదు. అవును, తను రిటైరై కూచున్నాడని వాళ్ల జీవితాలు ఆగుతాయా. సుఖానికీ సౌకర్యానికీ మర్యాదకీ కొదవలేదు. కానీ తనకి కావల్సింది వాళ్లతో కలిసిపోవటం- వాళ్ల స్నేహితులంతా తమ బాతాఖానీ లో తననీ ఒకడుగా చేర్చుకోవటం. కావల్సింది వయసుకి గౌరవం కాదు, మనసుకి స్నేహం. అదివ్వటానికి వాళ్లకిప్పుడు తీరికా ఓపికా లేవు. బహుశా అటువంటి ఊహే వాళ్లకి వచ్చి ఉండకపోవచ్చు. ఈ ఇల్లున్న చోటే చాటి చెబుతోంది ఈ ఒంటరితనాన్ని. ఎవరైనా తపస్సు చేసుకోవాలంటే ఈ చోటు బాగా పనికొస్తుందని అనుకున్నాడు.

సరస్సులోనుంచి బయటికొచ్చిన బాతులు కోలాహలం చేస్తున్నై అతని కాళ్ల దగ్గర. తనతో తెచ్చిన జొన్నల సంచీ తెరిచి రెండు గుప్పిళ్లు నేలమీద విరజిమ్మాడు. బాతులన్నీ ఒకదాన్నొకటి తోసుకుంటూ గింజల మీదికి ఎగబడ్డం చూస్తూ బెంచీ మీద వెనక్కి వాలి కూర్చున్నాడు. వాటి తొక్కిసలాట అతనికి తన చిన్నతనంలో బెజవాళ్లో ఎండాకాలంలో నీళ్ల టాంకొచ్చినప్పుడు బిందెల్తో తప్పేలాల్తో మాకంటే మాకని తోసుకులాడే జనాన్ని తలపించింది. ఒక బాతు మాత్రం ఈ దొమ్మీలో దిగకుండా వేరేగా ఉండటం అతను గమనించాడు. అది ఈ గుంపుకి కొంచెం ఎడంగా నుంచుని వుంది. తనవేపే చూస్తున్నట్టుగా వుంది. అప్పుడప్పుడూ ముక్కుతో రెక్కల్నీ పొట్టనీ సవరించుకుంటూ మళ్లీ తన వేపే తిరిగి చూస్తోంది. ఇదొక్కటీ ఎందుకు గింజల కోసం పోవడం లేదా అని ఆలోచించాడు రాఘవరావు. గుంపులో తినడం ఇష్టం లేదేమో దానికి. అప్పటికే మిగతా బాతులన్నీ మెక్కగలిగినన్ని గింజలు మెక్కి మెల్లమెల్లగా సరస్సులోకి



జారుకుంటున్నాయి. ఇంకా చాలా గింజలు అక్కడక్కడా మిగిలి ఉన్నై. అయినా ఈ బాతు కదల్లేదు. బహుశా దానికి ఆకలిగా లేదేమోననుకున్నాడు. చూడగా చూడగా రాఘవరావుకి అది తనవేపు కొంచెం నిష్ఠూరంగా చూస్తున్నట్టు తోచింది. దాని తీరులో ఒక దర్జా ఒక ఠీవి ఉన్నట్టు కూడా అనిపించింది. హంసల్లో రాజహంసకి మల్లే ఇది రాజబాతు అనుకున్నాడు. ఆ దుష్ట సమాసానికీ తన పిచ్చి ఊహకీ తానే నవ్వుకున్నాడు. ఆ బాతు దర్జా చూసి దానికి వీరిగాడని పేరు పెట్టాడు. గింజల సంచీలోంచి కొన్ని గింజలు తీసి ఆ బాతు నించునున్న వేపు విసిరాడు. అది ఆ గింజలవేపు వెళ్లలేదు. అసలు చలించను కూడా లేదు. అలాగే అతని వేపు చూస్తూ ఉంది. ఇది అతని కుతూహలాన్ని పూర్తిగా రేకెత్తించింది.

అతను జేబు తడిమి చూసుకుంటే తను తినడానికి తెచ్చుకున్న ఓట్ మీల్ కుకీ చేతికి తగిలింది. అందులో ఒక చిన్న ముక్క తుంపి చేతులో పట్టుకుని బాతు దగ్గరికి వెళ్లాడు. అది భయపడి పారిపోతుందేమోననుకున్నాడుగానీ అది ఏమీ చలించకుండా అలాగే నించుంది. రాఘవరావు ముంగాళ్ల మీద గొంతుకి కూర్చుని కుకీ ముక్క వున్న చేతిని బాతు ముందుకి చాపాడు. అది ఒక్క క్షణం పాటు అతని చేతిని తేరిపార చూసి ఒక్క తలవిసురుతో చటుక్కున ఆ ముక్కని నోట కరుచుకుంది. దాని తల విసురు వేగానికి అతను ఉలిక్కిపడి చేతిని వెనక్కి లాక్కున్నాడు. అది అతని చేతిని తగిలీ తగలనంత సున్నితంగా... అంత లాఘవంగా కుకీని నోట చిక్కించుకుంది. ఇంకో ముక్క తుంపి అలాగే చెయ్యి చాచాడు. బాతు మళ్లీ అదే తల విసురుతో ఆ ముక్కని కూడా తీసుకుంది. ఇంకో ముక్క. అది కూడా తీసుకుంది. ఈసారి రాఘవరావు చెయ్యి తొణకలేదు. అతను నాలుగోముక్క తుంచి చెయ్యి చాస్తుంటే బాతు, 'ఇప్పటికిది చాలు,' నన్నట్టు తలాడించి వెనక్కి తిరిగింది.

"ఒరే వీరిగా! రేపు ఇంకో తాయిలం తెస్తా. మళ్లీ రా," అన్నాడతను.

"యు సీమ్ టు హావ్ మేడ్ ఎ ఫ్రెండ్ దేర్!"

ఒక స్త్రీ గొంతు విని వెనక్కి తిరిగాడతను. ఇందాక రన్నింగ్ చేస్తూ వెళ్లినామె. ఎక్సర్‌సైజు పూర్తైందికాబోలు ఎప్పుడొచ్చిందో మరి, రాఘవరావు వెనకాలే నిలబడి ఉంది. రాఘవరావు వీరిగాడి సంగతి మరిచిపోయి లేచి నిలబడి, "హలో," అన్నాడు.

ఆమె చిర్నవ్వుతో, "హాయ్! ఆర్యూ న్యూ హియర్?" అనడిగింది.

రాఘవరావు తనని పరిచయం చేసుకున్నాడు. బదులుగా ఆమె తన పేరు కార్లా అనీ, హాస్పటల్లో నర్సుగా ఉద్యోగం చేస్తున్నాననీ చెప్పింది. ఆమె ఇంగ్లీషు మాట్లాడుతుంటే అమెరికన్ ఉచ్చారణ లాగానే ఉన్నా, అక్కడక్కడా ఒక మెత్తటి యాస ధ్వనిస్తూ ముచ్చటగా ఉంది. మర్యాద కాదేమో అనుకుంటూనే కుతూహలం పట్టలేక అడిగేశాడు. ఆమె తను మెక్సికోలో పుట్టాననీ పదేళ్ల వయసులో తన కుటుంబమంతా అమెరికాకి వలస వచ్చామనీ చెప్పింది. రాఘవరావు రిటైరై కొడుకు దగ్గరకి వచ్చి ఉంటున్నట్టు విని కార్లా ఆశ్చర్యపడింది.

"మీకేమీ పెద్ద వయసున్నట్టు లేదు, నా ఈడు వారే అనుకుంటాను, అప్పుడే రిటైరయ్యారా?"

"వయసు లేకేం? యాభై ఎనిమిది నిండాయి. మీరు నాకంటే కనీసం పది పదిహేనేళ్లు చిన్నదానిలా ఉన్నారు. నా వయసంటారేమిటి? అఫ్ కోర్స్, ఆడవాళ్ల వయసు గురించి మాట్లాడ్డం మర్యాద కాదనుకోండి."

కార్లా అతని మాటలకి గలగలా నవ్వింది.

"థాంక్యూ ఫర్ ది కాంప్లిమెంట్. నా వయసు చెప్పను కానీ మీ వయసు కంటే అంత తక్కువేమీ కాదు."

ఈసారి ఆశ్చర్యపోవటం రాఘవరావు వంతయింది. కార్లాయే సంభాషణ పొడిగిస్తూ, "కాలక్షేపానికి ఏంచేస్తుంటారు? ఐ మీన్ బాతులతో స్నేహం చెయ్యడం మినహాయించి," అని మళ్లీ గలగలా నవ్వింది.

ఆమె వీరిగాడితో తను మాట్లాడ్డం విన్నదని గుర్తించి రాఘవరావు కొంచెం సిగ్గుపడ్డాడు. కొద్దిగా తడబడి తనని సమర్థించుకుంటున్నట్టుగా, "ఆ బాతుందే, అదొక వింత బాతు. దానికి వీరిగాడని పేరు పెట్టాను," అంటూ వీరిగాడి కోసం చుట్టూ చూశాడు. వీరిగాడెప్పుడో నీళ్లలోకి జారుకున్నాడు. ఆ బాతుల గుంపుల మధ్య వీరిగాణ్ణి గుర్తుపట్టలేక పోయాడతను. ఐనా కార్లా ప్రోద్బలం మీద వీరిగాడి వింత ప్రవర్తన గురించీ, చివరకి వాడు కుకీ ముక్కలు తినడం అంతా చెప్పాడు.

ఆమె విరగబడి నవ్వి, స్నేహ పూర్వకంగా అతని జబ్బమీద చరిచి, "రాఘవ్, యూ ఆరె ఫన్నీ మేన్. నేనిక వెళ్లాలి. మళ్లీ కలుద్దాం," అనేసి వెళ్లిపోయింది.

ఇంటివేపు నడుస్తుంటే సాయంత్రం చాలా ఆహ్లాదకరంగా ఉన్నట్టు తోచింది రాఘవరావుకి.

నవీన్ లివింగ్ రూములో సోఫాలో కూర్చుని ఆరోజు వచ్చిన మెయిల్ చూస్తున్నాడు. ప్రీతి వంటింట్లో టీ కలుపుతోంది. లోపలికొచ్చిన రాఘవ రావుని చూసి నవీన్,

"వాక్కి వెళ్లొచ్చారా డాడీ?" అన్నాడు.

రాఘవరావు చెప్పులు విడిచి, కొడుక్కి ఎదురు గుండా ఉన్న సోఫాకుర్చీలో కూర్చుని అన్నాడు.

"ఔన్రా. కొంచెం సేపు లేక్ ఒడ్డున కూర్చుని వచ్చాను. ఒక తమాషా జరిగింది తెల్సా. బాతులకి మేత పెడదామని..." వీరిగాడితో తన అనుభవం చెప్పబోయాడు.

టీ ట్రేతో అక్కడికొచ్చిన ప్రీతి రాఘవరావుని ఎగాదిగా చూసి అతని మాటల కడ్డొస్తూ,

"అయ్యొయ్యో, ఇంతసేపూ ఈ వేషంతోనే బయట తిరుగుతున్నారా అంకుల్? అసలే ఫాల్ వచ్చేసింది. సాయంకాలం బాగా చలిగాలి తిరుగు తోంది. కనీసం ఒక స్వెట్టరన్నా లేకుండా... కాళ్ల క్కూడా బూట్లు వేసుకోండి ఇకనించీ బయటి కెళ్లేప్పుడు," అన్నది.

రాఘవరావు తను చెప్పబోతున్న విశేషం మరిచి పోయి కోడలి వంక విస్మయంగా చూశాడు. ఆమె అందించిన టీ కప్పు అందుకుని ఒకసారి చప్పరించి,

"ఆ, ఇదో పెద్ద చలి కాదులే. ఢిల్లీలోనూ ముస్సోరీలోనూ ఉండగా .." అంటూ ఏదో చెప్ప బోయాడు. దానికి అడ్డంగా వచ్చి నవీన్ మెయిల్లోంచి ఒక పసుప్పచ్చ కార్డు ఎత్తి చూపిస్తూ,

"ఈ శనివారం ట్రాయ్ టెంపుల్‌లో ఏనివర్సరీ సెలబ్రేషన్ జరుగుతోందిట. పొద్దున్న సుప్రభాతం, విష్ణు సహస్రనామం, తరవాత సత్యనారాయణ పూజ, మధ్యాన్నం స్వామీజీతో భగవద్గీత డిస్కోర్సు... ఇంకా చాలా స్పెషల్ ప్రోగ్రాములున్నాయి. మనం కూడా వెళ్తే బావుంటుందేమో ప్రీతీ?" అన్నాడు.

"టెంపుల్ ఏనివర్సరీనా? ఓ మైగాడ్! సరోజా ఆంటీ నాకు వారంరోజుల క్రితమే చెప్పింది. నేను కంప్లీట్‌గా మర్చిపోయాను. తప్పకుండా వెళ్దాం. పోయినసారి కూడా మిస్సయ్యాం కదా. అసలు పొద్దున వెళ్లిపోయి రోజంతా అక్కడే గడపొచ్చు. ఈసారి వెయ్యి నూట పదహార్లు కట్టి లైఫ్ మెంబర్‌షిప్ తీసుకోవాలి," అన్నది ప్రీతి.

"ఆ, అవునవును. మన టెంపుల్‌కి మనం ఇవ్వక పోతే ఎవరిస్తారు? ఏనివర్సరీ ఫంక్షనుకి ఫుడ్ కూడా చాలా బాగా వుంటుందట కదా. ఏం డాడీ, మీరు



కూడా రండి. స్వామీజీ డిస్కోర్సు చాలా బావుంటుంది. నేనూ ప్రీతీ చాలాసార్లు విన్నాం. కాలక్షేపానికి కాల క్షేపమూ, పుణ్యానికి పుణ్యమూ. ఏమంటారు?'' అన్నాడు నవీన్.

కొడుకు మాటలు వింటూ వీడు ఇంత భక్తి పరాయణుడుగా ఎప్పుడు మారాడూ అని చూస్తున్న రాఘవరావు నవీన్ అకస్మాత్తుగా తనని సంబోధించే సరికి చకితుడయ్యాడు.

''ఏమోరా, ఈ పూజలూ డిస్కోర్సులూ స్వామీజీలూ... నాకెప్పుడూ అంతగా అలవాటు లేదు,'' అన్నాడు సాలోచనగా. బదులుగా కోడలు అందుకుని,

''ఇందులో అలవాటు ఏముంది అంకుల్? మనం చెయ్యాల్సిందల్లా అక్కడికి వెళ్లి కూర్చోవటమే. పూజ చూడ్డం, స్వామీజీ చెప్పేది వినడం... అంతేగా! అదీకాక ఇంట్లో మీరు అసలే బోరుగా ఫీలవుతున్నట్టు ఉన్నారు. అక్కడికి మనవాళ్లందరూ వస్తారు. చాలామంది పేరెంట్స్... మీ ఏజ్ వాళ్లూ వస్తారు. అందర్నీ కలిసినట్టు ఉంటుంది,'' అన్నది రాఘవ రావుని ఎలాగైన ఒప్పించాలన్నట్టు.

అవునుమరి తను వెళ్లకపోతే అందరూ అడగరూ ఎందుకు రాలేదని. పైగా తననొక్కణ్ణీ ఇంట్లో ఒంటరిగా వదిలి వెళ్లేందుకు గిల్టీ ఫీలింగొకటి. ఐతే అప్పటికి రాఘవరావు వెళ్లనక్కర్లేదనే నిర్ణయానికి వచ్చేశాడు. ప్రీతి చెప్పిన మాటలు అతని నిర్ణయాన్ని ఇంకా ధృఢపరిచాయి. తను రాననీ, తన గురించి వాళ్ల ప్లాన్లు పాడు చేసుకోనక్కర లేదనీ మృదువుగానే కోడలికి చెప్పడానికి ప్రయత్నించాడు. కాని ప్రీతికి మామగారి ఎథీస్టిక్ ఏటిట్యూడ్ ఏమీ రుచించినట్టు లేదు.

వారం పదిరోజులు గడిచేప్పటికి వీరిగాడు రాఘవరావుకి బాగా మచ్చికయ్యాడు. రాఘవరావు సరస్సు వొడ్డుకి రాగానే వాడు ఎక్కడున్నా వెంటనే వచ్చేస్తాడు. రాఘవరావు వాడికోసమని స్పెషల్‌గా తెచ్చే ట్రీట్స్ మూడంటే ముచ్చటగా మూడే పలుకులు తినేసి వెళ్లిపోతాడు. ఒక్కోసారి రాఘవరావు కూర్చున్న బెంచీ మీదనే ఎక్కి రెక్కల్నీ పొట్టనీ ముక్కుతో సవరించు కుంటూ కూర్చుంటాడు. రాఘవరావు శ్రద్ధగా గమనించి వాడి చేష్టల వల్లనూ, ఈకల రంగుల్లోనూ అమరికలోనూ తేడాలు గుర్తించి మిగతా బాతుల మధ్య ఉన్నా వీరిగాణ్ణి గుర్తుపడుతున్నాడు. అప్పుడప్పుడూ కార్లా రన్నింగ్ నించి తిరిగి వస్తూ అక్కడ ఆగేది. ఒక పది పదిహేను నిమిషాలు ఇద్దరూ సరదాగా కబుర్లాడుకుంటారు. అతన్ని కూడా తనతో రన్నింగ్‌కి రమ్మని కార్లా ఆహ్వానించింది కానీ రాఘవరావు జీవితకాలపు బద్ధకాన్ని అంత తేలిగ్గా వదులు కోలేకపోయాడు.

ఈరోజుల్లో బయటికి వచ్చినప్పుడు స్వెట్టర్లూ జాకెట్లూ బూట్లూ వేసుకోక తప్పడంలేదు రాఘవరావుకి. ఇంకో విషయం గమనించాడతను. రాను రాను సరస్సులో బాతుల సంఖ్య తగ్గిపోతున్నదని. కొంత ఆలోచించిన మీదట చలికాలం వస్తుండడం వలన బాతులు ఏదైనా వెచ్చటి ప్రదేశాలకి వలస పోతాయని తోచింది. బాతులన్నిటికీ మామూలు మేత వేసి వీరిగాడికి ప్రత్యేకంగా తెచ్చిన వేరుశనగ పప్పులు తినిపించి వాణ్ణి నిమురుతూ,

''ఏరా వీరిగా, మీ వాళ్లంతా వలస వెళుతున్నారా? నువ్వు కూడా వెళతావా? ఎలా వెళతావురా నన్ను వొదిలేసి?'' అన్నాడు. వీరిగాడు అతని మొహంలోకి గంభీరంగా చూస్తున్నట్టు అతనికి తోచింది. ఊరికే ఎమోషనల్ కాను అని గర్వపడే రాఘవరావుకి గొంతులో ఏదో చిక్కబట్టినట్టు నొప్పెట్టింది. అకస్మాత్తుగా అతనికి విపరీతమైన ఆందోళన మొద


## రచనలకు ఆహ్వానం

***అమెరికాలో మీ అనుభవాలు, కథలు, పుస్తక సమీక్షలు, వ్యాసాలు వంటి రచనలను ఆహ్వానిస్తున్నాం. వివరాలకు: editor@tana.org***

లైంది... వీరిగాడు తోడు లేకుండా చలికాలమంతా ఎలా గడపటం? వాడెప్పటికి వలస నించి తిరిగి వస్తాడో. ఈ ప్రాంతాలకి తిరిగొచ్చినా మళ్లీ ఈ సరస్సుకే తిరిగొస్తాడని గ్యారంటీ ఏముంది. ఈ ఆలోచనలు అతన్నింకా విచారంలోకి తోసేశాయి. అది అతను గ్రహిస్తూనే ఉన్నాడు, కానీ ఆ ఉచ్చులో నుంచి బయటపడలేకపోయాడు.

మర్నాడు కార్లా కనిపించినప్పుడు ఈ విషయమే ప్రస్తావించాడు. బాతులు చలికాలంలో వలస వెళ్తాయనీ, మళ్లీ మార్చిలోనో ఏప్రిల్లోనో తిరిగొస్తాయనీ, ఎక్కడికి వలస వెళ్లేదీ తనకి తెలియదనీ చెప్పిందామె. ఎప్పుడూ ఈ విషయం గురించి ఆలోచించలేదన్నది. మరో పది నిమిషాలు ఏవేవో సరదా కబుర్లు చెబుతూ కూర్చుంది కానీ రాఘవరావు ధ్యాస తన మాటల మీద లేదని గమనించింది. అతని దృష్టి మాటిమాటికీ బాతుల గుంపు మీదికే తిరిగిపోతోంది. అది చూసి కార్లా ఇలా అంది,

"యు నో రాఘవ్, మీరే ఎప్పుడూ చెబుతుంటారు కదా, ఇంటర్నెట్‌లో ఎన్నో విషయాల మీద సమాచారం ఉంటుందని. బహుశా దీని గురించి కూడా రాశారేమో. వెతికి చూడండి."

విద్యుత్ తగిలిన వాడిలా ఎగిరిపడ్డాడు రాఘవరావు. అరచేత్తో నుదుటి మీద చరుచుకున్నాడు.

"ఈ విషయం నాకింత వరకూ తట్టనే లేదు," అంటూ కార్లా వేపు తిరిగి, "కార్లా, నువ్వు నాకో బ్రహ్మాండమైన దారి చూపించావు. ఎలా నీకు కృతజ్ఞతలు చెప్పుకోను?" అని స్నేహపూర్వకంగా చేతులు చాచాడు.

కార్లా అతని చేతుల్లో చేతులు కలిపి, "యూ సీమ్ టు లైక్ దట్ డక్ ఎ లాట్. మీకు మంచి సమాచారం దొరుకుతుందని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను. గుడ్ లక్!" అని అతని చేతుల్ని మృదువుగా నొక్కింది.

కొన్ని రోజులపాటు రాఘవరావు ఇంటర్నెట్ మీద రిసెర్చి చేసి చాలా సమాచారం సేకరించాడు. బాతుల్లో రకాలు, వాటి అలవాట్లు, ఎక్కడ గూళ్లు పెట్టుకుంటాయో, ఎక్కడికి వలస వెళతాయో.. ఇలా. వీరిగాడు మాల్లర్డ్స్ అనే జాతికి చెందిన బాతు. ఈ రకం బాతులు చలికాలానికి ఎక్కువగా మెక్సికో దక్షిణ కేలిఫోర్నియా ప్రాంతాలకు వలస వెళతాయిట. ఈ సమాచారమంతా మనసుకు పట్టించుకునేసరికి అతని బుర్రలో ఒక పథకం రూపుదిద్దుకున్నది. రిటైరై అమెరికా వచ్చినప్పటి నుంచీ నీరుకారి పోయిన ఉత్సాహం ద్విగుణీకృతంగా అతని నరనరాల్లో నిండి పోయింది. మునుపు లేని ఒక లక్ష్యం ఇప్పుడు ఎదురుగా కనబడుతోంది.

సూర్యుడు ఎక్కువసేపు ఆకాశంలో మొహం చూపించడానికి సిగ్గుపడుతుంటాడు. కాండొమినియం ఆవరణలోని చెట్లన్నీ ఆకులు రాల్చేసుకుని వొచ్చేస్తానని భయపెడుతున్న చలికాలం కేసి భయంగా చూస్తుంటాయి. థెర్మామీటర్లు నలభై దాటని లో బ్లడ్‌ప్రెషరుతో బిగుసుకుపోతుంటాయి.

ఒక సాయంత్రం రాఘవరావు ఇల్లు తాళం తీసి లోపలికొచ్చి చూస్తే లివింగ్ రూములో ఎవరూ కనబడలేదు. నవీన్, ప్రీతీ ఇంకా రాలేదేమోననుకుని అతను కోటూ బూట్లూ విప్పి పెట్టి టీ పెట్టుకోవటానికి కిచెన్‌లోకి కెళ్లాడు. మాస్టర్ బెడ్రూములోంచి మాటలు విని



పించినై. అయితే వీళ్లు వచ్చేశారన్నమాట. మొగుడూ పెళ్లాలు ఏదో ఇంపార్టెంట్ డిస్కషన్‌లో ఉన్నట్టుంది. వాళ్లక్కూడా టీ కావాలేమోనని అడుగుదామని అతను గొంతెత్తి పిలవబోతుంటే లోపల్నించి కోడలి గొంతు బిగ్గరగా వినిపించింది. ..

"...ఎవరో ఆడ మనిషితో చెట్టాపట్టాలేసుకుని పార్కులో షికార్లు కొడుతున్నారట. ఆ మనిషి ఈయన భుజమ్మీదకి వొరిగిపోయి విరగబడి నవ్వు తోందిట... ఎంత సిగ్గులేని మనిషి కాకపోతే! అంకుల్ మాత్రం.. ఇంత వయసులో... వయసుకి తగ్గట్టు హుందాగా వుండొద్దూ... పబ్లిగ్గా... చూసింది మన కమలే కాబట్టి సరిపోయింది... నాకు కాల్ చేసి చెప్పింది. మన సొసైటీలో ఇంకెవరన్నా చూసుంటే... ఇంకేవన్నా వుందా... రేపణ్ణించీ నలుగుర్లో తలెత్తు కోలేం..."

రాఘవరావుకి రక్తం ఉడుకెత్తిపోయింది కోడలి మాటలు వింటుంటే. ధడాల్న వాళ్ల గది తలుపు తెరిచి వాళ్లని అక్కడికక్కడే నిలదియ్యాలని ఉద్రేకపడి పోయాడు. అతి ప్రయత్నం మీద ఆ ఉద్రేకాన్ని అణుచుకున్నాడు. కోడలి వాగ్ధాటి అక్కడితో ఆగలేదు.

"...ఆయన్నసేం లాభం... ఆంటీ అయినా ఉండి ఉంటే... నాలుగేళ్లయి ఆవిడా లేకపోవడంతో... ఆ మనిషి ఏం హొయలు చూపించి వల్లో వేసుకుందో... నీతీ జాతీ లేని మనుషులు... ఎంతకైనా తెగిస్తారు. వింటున్నావా నవీన్... పరిస్థితి చెయ్యి జారిపోకముందే మన జాగర్తలో మనం ఉండాలి... కాస్తా కూస్తా కాదు కదా... డాలర్లలోకి మార్చుకున్నా మినిమం ఒక హండ్రెడ్ కే అయినా ఉండదూ..."

ఆహా! అదన్న మాట కోడలి అసలు భయం, పరువు గురించి కాదు, తన ఆస్తి కాస్తా పోతుందేమో నని. తనకి ముక్కూ మొహమూ తెలియని కార్లా గురించి అంత నీచంగా ఎంతెంత మాటలనేస్తోంది ప్రీతి? ఇన్ని పూజలూ పునస్కారాలూ స్వామీజీ డిస్కోర్సులూ ఆమెకి నేర్పింది ఇదేనేమో. కార్లాతో తన స్నేహానికి ఎంత అసహ్యమైన రంగు పులిమింది! అవునుమరి, పదేళ్ల వయసు నిండాక ఆడా మగా మధ్య స్నేహాన్ని సెక్సు దృష్టితో తప్ప చూడలేని సమాజంలో పుట్టి పెరిగిన ప్రీతి... ఆ సమాజపు విలువల్ని ప్రతిబింబించక ఏం చేస్తుంది?

రాఘవరావుకి కోడలి మీదా, ఆమె ఉపన్యాసాన్ని గతిలేక వింటున్న నవీన్ మీదా కొద్దిగా జాలిలాంటిది కలిగింది. ఒక చిలిపి ఆలోచన కూడా వచ్చింది వాళ్లంతట వాళ్లే తనతో ఈ ప్రస్తావన ఎలా తెస్తారో చూడాలని. ఐతే కోడలి అపభ్రంశపు వాగుడింకా వింటూ ఉండదల్చుకోలేదు. నిశ్శబ్దంగా మైన్ డోర్ దగ్గరికెళ్లి తలుపు తీసి మళ్లీ బాగా చప్పుడయ్యేట్టు ధడాల్మని మూసి తను అప్పుడే లోపలికి వచ్చినట్టుగా పెద్ద గొంతుతో, "నవీన్... ప్రీతీ... ఇంటికొచ్చారా లేదా?" అని అరిచాడు. బెడ్రూములో చెలరేగుతున్న ప్రీతి గొంతు చప్పున అణిగిపోయింది. దాని స్థానే గుసగుసలు వినిపించాయి. మరో నిమిషంలో దొంగ చూపులు చూసుకుంటూ కొడుకూ కోరచూపులు చూస్తూ కోడలూ లివింగ్‌రూములోకొచ్చారు. రాఘవ రావు చలి నటిస్తూ అరచేతుల్ని వడిగా రుద్దుకుంటూ,

"ఉహూహూ... అబ్బ... ఏం చలి. ఇలాం టప్పుడు ఒక్క కప్పు వేడి టీ తాగితే... ఏమ్మా ప్రీతీ, నీక్కూడా ఒక కప్పు కలపనా పనిలో పనిగా..." అంటూ హడావుడిగా కిచెన్ వేపు వెళ్లాడు.

కోడలు అతనికేం జవాబు చెప్పకుండా మొగుడి వంక చూసి, 'అలా బెల్లం కొట్టిన రాయిలా కూచుం టావేం? అడగండి ఆయన్ని నిలదీసి,' అన్నట్టు ఒక చూపు విసరడం రాఘవరావు దృష్టిని దాటిపోలేదు. నవీన్ అటు తండ్రి వేపు చూడలేక ఇటు భార్య వేస్తున్న తూపుల్నీ ఎదుర్కోలేక సోఫాలో కూలబడి టేబుల్ మీద కుప్పగా పడున్న మెయిల్ చూడ్డం మొదలెట్టాడు. రాఘవరావు వాళ్లిద్దర్నీ పట్టించుకోనట్టు బిజీగా టీ ప్రిపేర్ చేస్తున్నాడు.

ఒక్క రెండు నిమిషాల పాటు నిశ్శబ్దం... దాన్ని భగ్నం చేస్తూ నవీన్ సంభ్రమంగా కేక పెట్టాడు.

చేతులో ఒక కాగితాన్ని ఎత్తి పట్టుకుని దాని వంక నమ్మలేనట్టుగా చూస్తున్నాడు. అదొక అంతర్జాతీయ బాంకు పంపిన క్రెడిట్ కార్డు అప్రూవల్ నోటీసు... కార్డుతో సహా... రాఘవరావు పేరిట. దాన్ని పైకెత్తి కిచెన్ విండో వేపు చూపిస్తూ నవీన్,

“డాడీ, ఏంటిది?” అనడిగాడు వణుకుతున్న గొంతుతో.

ప్రీతి కూడా కుతూహలంగా నవీన్ పక్కకొచ్చి నిలబడి క్రెడిట్ కార్డుని చూసి తెల్లబోయింది.

రాఘవరావు తాపీగా టీని కప్పులోకి వంచుకుని చప్పరిస్తూ వచ్చి నవీన్‌కి ఎదురుగుండా కుర్చీలో కూర్చుని కొడుకు చేతిలోంచి కాగితం అందుకుని చూశాడు.

“ఓ, ఇదొచ్చేసిందా! ఎక్సలెంట్! ఓరి దీనికేనా అంత కేక పెట్టావ్? అయినా, నవీన్! ఇంకొకళ్ల పేరిట వచ్చిన ఉత్తరాలు తెరవడం సభ్యత కాదుకదా!” అన్నాడు నింపాదిగా.

నవీన్ కోపంతోనూ అయోమయంతోనూ సతమతమవుతూ, “సభ్యత సంగతి తరవాత... ముందు ఈ క్రెడిట్ కార్డు... అసలు మీకు క్రెడిట్ కార్డ్ ఎందుకు?” అనడిగాడు అసహనంగా.

రాఘవరావు కొడుకువేపు అమాయకంగా చూసి, “అదేంట్రా? మూడో నాలుగో రకాల కార్డులు పెట్టుకున్నవాడివి నీకు తెలీదూ క్రెడిట్ కార్డ్ ఎందుకో? ఏదన్నా కావలిస్తే కొనుక్కోవడానికీ, ప్రయాణాలకీ, కార్ రెంట్ చెయ్యటానికీ, హోటళ్లకీ...”

అతని మాటల్ని ప్రీతి కటింగ్ ప్లయర్లా కట్ చేస్తూ అన్నది.

“అయితే... మీరెక్కడికన్నా ప్రయాణం చెయ్యబోతున్నారా?”

రాఘవరావు కోడల్ని ఒక్క క్షణం తేరిపార చూశాడు. తల పంకించి,

“ప్రీతీ, యు ఆర్ వన్ షార్ప్ వుమన్. బాగా కనిపెట్టావ్. కరెక్ట్. నేనొక ప్రయాణం మీద వెళుతున్నాను. నా బెస్ట్ ఫ్రెండొకడు ఇక్కణ్ణించి కొన్నాళ్ల క్రితం వలస వెళ్లాడు. సరిగ్గా ఎక్కడికెళ్లాడో తెలీదు కానీ మెక్సికో, సదర్న్ కేలిఫోర్నియా ప్రాంతాలకి వెళ్లాడని తెలిసింది. వాణ్ణి మళ్లీ చూడాలనిపించింది... అందుకని...”

నవీన్ అనుమానంగా అడిగాడు, “మీకిక్కడ ఫ్రెండ్స్ ఎవరున్నారు? మీరసలు ఎప్పుడూ బయటికి రాందే!”

రాఘవరావు కొడుకు చెంప మృదువుగా తట్టి చులకన ధ్వనించేట్టు చిన్నగా నవ్వి, “వాడు నీకు తెలీదులే. చెప్పినా మీకు అర్థం కాదు,” అని సూటిగా ప్రీతి వేపు చూస్తూ ఇలా అన్నాడు.

“మీకు ముఖ్యంగా ఇంకో విషయం చెప్పాలి. ఈ ట్రిప్ కోసం నేను కొన్ని వారాలుగా కార్లా దగ్గర- అదే, పార్కులో నా బుజమ్మీద వొరిగిపోయి విరగబడి నవ్వుతోందే ఆవిడే! తన దగ్గర స్పానిష్ నేర్చుకుంటున్నాను. బాగానే వచ్చింది మాట్లాడ్డం యో ఆబ్లో ఎస్పాన్యోల్ ముయితో బియెన్! అయినా ఇంత దూర ప్రయాణంలో మనిషికి మనిషి తోడుంటే బావుంటుం దని కార్లాని నాతో రమ్మన్నాను. ఆమె నా మాట మన్నించి ఒప్పుకుంది. క్రెడిట్ కార్డ్ కూడా వచ్చేసింది కాబట్టి ఇక ఫ్లైట్ టిక్కెట్లు కొనడమే తరువాయి. ఈ మాట కార్లాకి చెప్పి వస్తాను. అస్త లవిస్తా నీన్యోస్!” అని చెప్పుల్తోటే బయటికి నడిచాడు.



*శంకగిరి నారాయణస్వామి నాశీగా ప్రసిద్ధులు. ప్రధానంగా కథా రచయిత. తన ‘కొత్తపాళీ’ బ్లాగుతో అంతర్జాలంలో అనేకమందికి పరిచితులు. తానాపత్రిక పూర్వ సంపాదకులు. రెండు కథాసంపుటాలు ప్రచురించారు.*



# కొసరి పాటలు

# కొసరాజు



కొసరాజు పేరు వినగానే 'ఏరువాకా సాగారో', 'కల్లుతెరచి కనరా', 'జయమ్ము నిశ్చయమ్మురా' వంటి ప్రబోధాత్మక గేయాలు, 'చెంగు చెంగునా గంతులువేయండీ', 'సై సై జోడెడ్లాబండీ', 'ఒలియోబలీ' వంటి రైతు జీవిత దర్పణాలు, 'ఏ నిమిషానికీ ఏమి జరుగునో' వంటి తాత్విక గీతాలు, 'జేబులో బొమ్మ', 'నీ సోకు చూడకుండా నవనీతమ్మా', 'సరదా సరదా సిగిరెట్టూ', 'అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే', 'చూసి చూసీ కళ్లు కాయలే కాచాయి' వంటి అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరి పాటలు, జానపద గీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.

కొసరాజు రాఘవయ్యగారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలి ప్రవేశం తరువాత చాలాకాలానికి 'పెద్దమనుషులు' సినిమాతోగానీ జరగలేదు.పెద్ద మనుషులు తర్వాత కొసరాజు వ్రాసిన సినిమా 'రాజూ పేద'. ఆ సినిమా పాటల విజయం 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసింది. 'రోజులు మారాయి' లోని కొన్ని పాటలగురించి గత రెండు వ్యాసాలలో చూసాం. ఇప్పుడు ఈ సినిమాలోని ఇతర పాటలు చూద్దాం.

❖ చంద్రహాస్



## రోజులు మారాయి-3

పోలయ్య ఊరి రౌడీ. భూస్వామి సాగరయ్య దగ్గర ఉంటాడు. అడ్డం వచ్చిన వాళ్ల బుర్ర రామకీర్తన పాడించడానికి ఏమాత్రం వెనుకాడడు. ఇతగాడికి తన మేనకోడలిని బలవంతంగానైనా పెళ్లి చేసుకోవాలని కోర్కె. ఆమెకు ఏమాత్రం ఇష్టం లేకపోయినా వేరే గతిలేక తనకే ఇచ్చి కట్టబెడతారని ఒక ధీమా.

సినిమాలో ఈ పాత్ర వేసింది రేలంగి. దాంతో విలనీకి కామెడీ కూడా తోడు.

ఈ పోలయ్య మొత్తానికి తనకు పెళ్లి కుదిరిందని అనుకుని, సంబరంగా అందరికీ చెప్పే పాట 'అక్కల్లారా అన్నల్లారా విన్నారా కన్నారా మీరంతా ఈ వింత... నాదీ పెళ్లి' పాట.

ఈ పాటలో రౌడీ పోలయ్య వీరంగం, తరులతో గిరులతో నరులతోనే కాక వానరులతో కూడా పంచుకునే సంబరం, అందరినీ హడలగొట్టే ఔద్ధత్యం అంతా మాటల్లో బంధించారు కొసరాజు. అతనికి లోపల ఎప్పటికీ పెళ్లి అవదనే సందేహం ఉంటుంది. అందుకే పెళ్లి అవబోవడం ఒక వింత. పిల్ల ఒప్పుకోదనే అనుమానం ఎటూ ఉంది. మామకు పిల్లనివ్వడం ఇష్టం లేదనీ తెలుసు. వీటికన్నిటికీ తనదైన శైలిలో పరిష్కారాలు ఆలోచించి పెట్టుకుంటాడు.



అక్కల్లారా అన్నల్లారా
విన్నారా మీరంతా కన్నారా యీ వింత
నాదీ పెళ్లి నాదీ పెళ్లి
తరులారా గిరులారా నరులారా వానరులారా
నాదీ పెళ్లి నాదీ పెళ్లి నాదీ పెళ్లి నాదీ పెళ్లి
చుట్టపక్కములు రాకున్నా - మేళతాళములు లేకున్నా
పిల్లనిచ్చినా ఇవ్వకపోయినా - మంగళసూత్రం కట్టేస్తాన్
మంచి ఛాన్సు నే కొట్టేస్తాన్ ॥నాదీ॥

పిలచినవాళ్లకి పీటలు వేస్తాన్
త్రోసుకు వస్తే తలుపులు మూస్తాన్
అత్తమామలు ఆ! ఊ! అన్నా- బడితెపూజతో పంపిస్తాన్
లలలల బబబబ- లబలబలబలబలాడిస్తాన్ ॥నాదీ॥

పందిరిమంచం వేయిస్తాన్-పట్టుపరుపుపై పవళిస్తాన్
ఆవిడ తెచ్చిన తమలపాకులూ - ఆవిడ ఆవిడ ఆవిడ
ఇంటావిడ - మా ఆవిడ తెచ్చిన తమలపాకులూ
ఆకు మిగల్చక మేసేస్తాన్-అహ్హహ్హాయని ఆనందిస్తాన్
॥నాదీ॥

నా మాటంటే ఊరే కదలూ-
నా యేటంటే అందరి కడలు
మామ మెదడులో రైళ్లే మెదలు - మహమావాళ్లకె
గుండెలు బగులు
విన్నారా మీరంతా కన్నారా యీ వింత
చెట్టుల్లారా ఉట్టల్లారా పైనబోయే పిట్టల్లారా
విన్నారా మీరంతా కన్నారా యీ వింత
పససని సరిసని మనినిదనిసనిద
మదదపదా దపనిదపమపా
నాదీ పెళ్లి నాదీ పెళ్లి నాదీ పెళ్లి నాదీ పెళ్లి -
పెళ్లి పెళ్లి పెళ్లి పెళ్లి

ఇతనికి సామాన్యంగా మేనకోడలు దయతోనో, యజమాని ఇంట్లోనో తిండి వసతి. కొంచెం తిండికి మొహం వాచి ఉంటాడు. అందుకే తమలపాకుల్తో సహా మేసేయటం.

2

మరో పెళ్లి సందర్భం పాట 'చిరునవ్వులు వీచే' పాట. పైన చెప్పిన పాటా ఈ పాటా రెండూ పెళ్లి సంబరం పాటలే అయినా పాత్ర స్వభావాలని బట్టి పూర్తి వైవిధ్యంగా వ్రాసారు కొసరాజు. కథానాయకుడి చెల్లెలు పెళ్లి కుదురుతుంది. ఆమెతో అన్నావదిన కలిసి పాడే పాట ఇది. ఆమె ఆశలు, వదినా మరదళ్ల



చిరునవ్వులు వీచే - అదిగో నా ఆశలు ఫలియించే
మదిలోని ఊహలు పువ్వులు పూచీ వలపులు గురిపించే
పరుగెత్తెను కాలువనీళ్లూ - తలయెత్తెను ఆవేశాలు
పులకించెను నవభావాలు కులికించెను ఆలోచనలు

అనుకొన్న వన్నకాడే అనురాగం జూపెగా
ఆహాహా వలలోజిక్కెనుగా అది యెమొకాని ॥అదిగో॥

చిలకంచుల చీరాగట్టి సిగపూలతో షికారుకొస్తే
నిలువెత్తున పెరిగిన చేనూ నిను జూచీ కన్ను గీటెగా

వరికన్నె రమ్మని నినేన సైగలెన్నో చేసెగా
ఒలిపాట బాడుమని నవ్వెగా- పొలిపాట బాడుమని నవ్వెగా
అది యెమొ కాని ॥అదిగో॥

వరికంకుల సుంకులుదీరె వదినమ్మకు వేవిళ్లూరే
కలహాలన్నీ గతించే వరహాల రోజులు వచ్చే

నివు గంటె భాగ్యం పండీ పాపాయింట్లో దోగును

పైరీనిన పాతర నిండునూ
దేశానికి సౌఖ్యం గల్గునూ ఆనందమౌను ॥అదిగో॥

సరసాలు, భార్యాభర్తల ముచ్చట్లు ఇవన్నీ పొందుపరిచారు.

సంతోషకరమైన ఈ సన్నివేశంలో పోలికలు అన్నీ రైతులకు సంతోషం కలిగించే పరుగెత్తే కాలువ నీళ్లు, నిలువెత్తు పెరిగిన చేలు, నిండే పాతరలూ మొదలైన విషయాలతో పోల్చి అందంగా వ్రాశారు కొసరాజు. వరికంకులు సుంకులు తీరటం (సుంకులంటే పెళ్లిళ్లలో వాడే వడ్లు), పైరు ఈనడం, ఈ రకమైన ప్రయోగాలు ఆనాటి నుండీ ఈనాటి వరకూ మరలా రాలేదంటే అతిశయోక్తిలేదు.

## 3

ఆఖరుగా ఒక జోడెడ్ల బండి పాట చూడండి.

నేటు అంటే మంచి, గట్టి అన్న అర్థాలు వున్నాయి.

మోరలెత్తి ఆకాశం వైపు చూస్తూ నడిచే అర్థంలో ఆయన సిగామోర్ల కోడెలు అని వాడి ఉండవచ్చు.

టంగువాలు ఎడ్లకు అలంకారంగా కట్టే తోలు పట్టీ. రట్టు అంటే రచ్చ. పశుసంపదతో రైతులకు ఉన్న అవినాభావ సంబంధం సూచించే పాట ఇది. దీనికి తోడు ఇల్లు గుల్ల చేసే పెళ్లిళ్ల గురించి సెటైర్.

మల్లీశ్వరిలోని 'పరుగులు తీయాలి' పాట కూడా ఎడ్లబండి పాటే. ఆ పాట సాహిత్యం దీనితో పోల్చి చూస్తే ఆసక్తికరంగా ఉంటుంది. కృష్ణశాస్త్రి చుట్టూరా ప్రకృతి మీద ఎక్కువ మక్కువ చూపిస్తే, కొసరాజు కోడెల మీద దృష్టి పెట్టారు. భావకవిత్వానికి, మట్టికి దగరగా ఉన్న సాహిత్యానికి ఉన్న తేడా సుస్పష్టంగా కనబడుతుంది ఈ పాటలలో. చుట్టూ ఉన్న సీనరీని వర్ణించే ఎడ్లబండి పాట కూడా కొసరాజు ఒక దశాబ్దం తరువాత వరకట్నం సినిమాలో వ్రాసారు.

## 4

ఒక సినిమాలో అన్ని పాటలూ, లేక మాటలూ పాటలూ వ్రాస్తే సింగిల్ కార్డు రచయిత అంటారు. అన్ని పాటలూ ఒక సినిమాకు వ్రాసే సందర్భం కొసరాజుకు ఆయన సినిమా జీవితంలో తటస్థించినట్టు కనబడదు. సింగిల్ కార్డ్ కాకపోయినా దీనికి చాలా దగ్గరగా రోజులు మారాయి సినిమాకు కొసరాజు ఏడు పాటలు వ్రాశారు. అత్యధికంగా ఆయన వ్రాసిన సినిమా ఇదే కావచ్చు. 'ఏరువాక పాట' గురించి మొదలు పెట్టినప్పుడు ఆ పాటలు అన్నీ ఈ వ్యాసాలలో ప్రస్తావించే ఉద్దేశం నాకు లేదు.





*ఎల్లిపోతుందెల్లిపోతుంది జోడెడ్ల బండి*
*పెళ్లోరి బండి ఎల్లిపోతుందెల్లిపోతుంది*
*అతుకుబొౌతుకుల్లేని బండి*
*గతుకుడుకు భయపడని బండి*
*కాలచక్రం ధాటి కన్నా గబగబా పరుగెత్తు బండి*
*॥ఎల్లి॥*

*కోడెలంటే కోడెలా యీా - బండిలాగే కోడెలూ*
*అందమైన కోడెలూ*
*బల్ పందెమాడే కోడెలూ - సాలూరు సంతకాడ*
*సై యన్న కోడెలూ*
*కోటయ్య కొండకాడ నేటన్న కోడెలూ*
*శిగామొర్ల కోడెలూ టంగువార్ల కోడెలూ*
*పాలపండ్ల కోడెలూ పరుగులెత్తే కోడెలూ*
*వంటి మీద చేయి వేస్తే మింటబోయె కోడెలూ ॥ఎల్లి॥*

*పెళ్లియంటె పెళ్లిరా - యిది పేరు మోగే పెళ్లిరా*
*వీధిలోన నిలువబెట్టి వేలువేలూ పాటబెట్టి*
*వెర్రియావేశాలు బుట్టి కన్నవార్ని కాళ్లుబట్టి*
*ఇల్లువాకిలి కుదువబెట్టి అల్లుడికీ కట్నంగట్టి*
*చుట్టపక్కాలందరీకి పెట్టలేకా చాటగొట్టి*
*రభసజేసే పెండ్లికాదిది - రట్టులోబడు పెండ్లికాదిది*
*చూడచక్కని పెండ్లిరా -*
*బహు వేడుకైన పెండ్లిరా ॥ఎల్లి॥*

*పల్లెటూరి బాబులంతా భళీభళీయని మెచ్చుబండి*
*హరిహరాదులె అడ్డగించిన ఆపశక్యంగాని బండి*
*ఘంటల గణగణనాదంతోటి -*
*మువ్వల ఘలఘల మోతతోటి*
*పెళ్లివారి పందిరీలో ఘుల్లుఘుల్లున దూకే బండి ॥ఎల్లి॥*

రోజులు మారాయి పాటలు రైతు జీవిత చిత్రణలు, ఆనాటి తెలుగు గ్రామాల ప్రతిబింబాలు మాత్రమేకాక ఈనాటి తరాలు మరచిపోతున్న ఎన్నో సంగతులు, మాటలు, పలుకుబళ్లు నింపుకున్న పల్లెపదాలు. చూసిన కొద్దీ ఏ పాటకాపాట అందంగా ఉండి అన్నీ పరిచయం చేయాలనిపించిది. దీని ద్వారా 'రైతు జనవిధేయ' కొసరాజు రాఘవయ్య రచనా పటిమ, వైవిధ్యం చదువరులకు అనుభవంలోకి వచ్చి ఉంటాయని ఆశిస్తాను.

ఆనాటి సినీ పరిశ్రమ కూడా దీనిని గుర్తించి గౌరవించింది. కొసరాజుకు సినీ గేయరచన వృత్తిగా స్థిరపడింది.



# మనవాళ్లు

Sri Atluri born and brought up in Hyderabad.

Osmania University graduate...

Lives in Pittsburgh...

Interested in movies, music, literature and photography.










© Sri@luri


© Sri@luri

శత వసంతాల

# నటరూప రాక్షసుడు

## కీ.శే. ఎస్.వి. రంగారావు



**'నర్తనశాల'లో అద్దం ముందు తనను తాను చూసుకుంటూ తన సోయగానికి తానే మురిసిపోయే కీచకుడి పాత్రలో ఎస్వీ రంగారావు నటన అద్భుతం. 'పెళ్లిచేసి చూడు'లో ధూపాటి వియ్యన్న, 'చదరంగం'లో అంధుడైన ఒక మాజీ సైనికాధికారి, 'తోడికోడళ్లు'లో మతిమరుపు లాయరు కుటుంబరావు, 'కత్తుల రత్తయ్య'లో రౌడీ, 'అనార్కలి'లో అక్బర్, 'పాండవ వనవాసం'లో దుర్యోధనుడు మొదలైన పాత్రలు తెలుగువారి మనసుల్లో కలకాలం నిలిచిపోయాయి. భావస్ఫోరకమైన విరుపు, అందమైన, అర్థవంతమైన ఉచ్చారణ, అందుకు తగ్గ ఆంగికాభినయాలు ఆయన స్వంతం.**

**జులై 3న ఎస్వీ రంగారావు శత జయంతి సందర్భంగా తానాపత్రిక పాఠకులకు ఆయన గురించిన విపులమైన వ్యాసం...**

'నవరసాలు' - నటనా నిర్వచనానికి ప్రతీక.

కానీ మొదట్లో ఇవి అష్టరసాలే.

ఇవి భరతుడి నాట్యశాస్త్రంలో మొదటిసారి వాడుకలోకి వచ్చాయి.

శృంగారం, హాస్యం, కరుణ, రౌద్రం, వీరము, భయానకం, భీబత్సం, అద్భుతం - ఇవి అష్టరసాలు.

తరువాత దానికి 'శాంతం' కూడా చేర్చి నవరసాలు చేశారు.

నటనకి నవరసాలు ఎంత ముఖ్యమో, అవి పలికించే వాచ్యం కూడా అంటే అవసరం.

భావప్రకటనకి వాచ్యం జత కూడినప్పుడే చూసే వారికి అనుభూతి కలుగుతుంది.

అప్పుడే- అబ్బా! ఎంత బాగా నటించాడో? అని ఆశ్చర్యపోతాం.

సాధారణంగా ఏ నటుడైనా అన్ని రసాలు పలికించలేడు. కష్టం కూడా.

ఎంత గొప్ప వారికైనా ఏదో ఒకటి లోపిస్తూనే ఉంటుంది. అందుకే పరిపూర్ణ నటులంటూ ఎవరూ ఉండరు. ఒక వేళ ఉన్నా చాలా అరుదుగా ఉంటారు.

అలాంటి అరుదైన నటుడు- ఎస్.వి. రంగారావు.

తెలుగు సినిమా కిరీటంలో వజ్రం.

నాకు తెలిసీ ఇటువంటి నటుడు మన భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే లేడు.

తెలుగు సినిమాల్లో నంబర్ వన్ చిత్రం చెప్పండి అంటే చటుక్కున మాయాబజార్ అనేస్తాం.

విబేధం లేని అభిప్రాయం ఇది. కొన్ని తరాలుగా అదొక కళాఖండం.

ఇప్పటికీ వయసు మళ్లినవాళ్లు కూడా పిల్లల

పంక్తిలో కూర్చుని చూసే సినిమా అది.

ఆ సినిమాలో గొప్ప నటీనట వర్గం ఉంది. అయినా అందరికీ కనిపించేదీ, వినిపించేదీ ఎస్వీఆర్ ఒక్కడే!

ఆయన నటన ఒక్కటే ఎన్నో తరతరాలని అలరిస్తూ వచ్చింది. దీనికి కారణం కేవలం ఎస్వీఆర్ నటన.

పైన చెప్పిన అక్షరసాల్లో దాదాపుగా అన్నీ పలికించాడు మాయాబజార్ సినిమాలో, ఒక్క కరుణ మినహాయించి.

ఎస్వీర్ అందగాడేమీ కాడు. మంచి శరీర ధారుఢ్యం ఉంది అంతే!

తెర మీద ఆయనొక రాక్షసుడు. మిగతా నటుల్నందర్నీ మింగేస్తాడు.

ఆయన ముందు అందరూ తేలిపోయేలా చేస్తాడు. అదీ ఇసుమంత కష్టం లేకుండా.

రంగారావు ఒక పెద్ద ఇంటెలిజెంట్ యాక్టర్. సన్నివేశం బట్టీ, డైలాగులు బట్టీ ఆయన నటనని మరో స్థాయికి తీసుకెళ్లగలిగే మహానటుడు.

ఆయన శత జయంతి సందర్భంగా ఆయన నటన గురించి తెలుచుకుందాం.

మనందరికీ మాయాబజార్ సినిమా తెలుసు. మరీ నచ్చేసే- వివాహ భోజనంబు పాటా.

పెళ్లివారికొండిన పిండివంటలన్నీ ఒక్క గుటకలో మింగేస్తాడు. పళ్లాలు ఖాళీ చేసేస్తాడు.

చివర్లో కొంచెం మీసాలకి అంటుకుంటే అది తుడుచుకుంటూ త్రేంచే సన్నివేశం ఒకటుంది.

అదీ యస్వీర్ మార్కు సన్నివేశం. దర్శకుడు చెబితే నటించేది కాదు. కేవలం స్వతహాగా బుర్రకి తట్టితే తప్ప. ఇదీ ఆయన ఇంటెలిజెంట్ నటనకి నమూనా!

ఆయన నటన ముందు ఏ పాత్ర అయినా తలవంచాల్సిందే!

పిల్లలు దడుసుకునేలాంటి భీభత్స భయానకం పాతాళభైరవి సినిమాలో కనిపిస్తుంది.

"సాహసం సేయరా డింభకా!" ఆ డైలాగూ ఇప్పటికీ తెలుగునాటా ప్రసిద్ధమే!

బీభత్సమూ, భయానకమూ -ఈ రెండూ ఆ







పాత్రలో కనిపిస్తూనే ఉంటాయి.

నటించడం వచ్చేసరికి చాలామంది తమ పాత్ర మీదనే శ్రద్ధ పెడతారు, సన్నివేశాల్లో పక్కనుండే పాత్రలకన్నా!

తన డైలాగులు చెబుతూ నటించడం ఒక ఎత్తయితే, ఎదుటివారి డైలాగుల కనుగుణంగా నటించడం కష్టం. దీన్నే రియాక్టివ్ యాక్టింగ్ అంటారు.

గొప్ప నటులందరూ ఈ రియాక్టివ్ ఏక్టింగులో నిష్ణాతులు. తెలుగులో చాలామంది నటులకి ఈ అంశంలో యస్వీఆర్ గురువనే చెప్పాలి.

మంచి మనసులు సినిమాలో లాయర్ ఆనంద రావు పాత్రలో ఆయన కనబర్చిన రియాక్టివ్ యాక్టింగ్ అంతా ఇంతా కాదు.

మనింట్లో ఏ పెదనాన్ననో, పెదమావయ్యనో చూసిన అనుభూతి కలుగుతుంది ఆ పాత్రని చూస్తే!

నాగేశ్వరరావు బీద విద్యార్థి అని తెలిసి కారులో లిఫ్ట్ ఇచ్చినపుడు అతనికి పెళ్లయిందని చెప్పమనే అబద్ధం సీనులోనూ, నాగేశ్వరరావుకి పిల్లాడు పుట్టాడని సావిత్రి పంపిన టెలిగ్రాం సమయంలో యస్వీయార్ నోటిని తీపి చేసే సమయంలో ఆయన చెప్పే ఒక డైలాగు టైమింగూ ఇవన్నీ దర్శకుడు తర్ఫీదు ఇస్తే వచ్చేవి కావు. స్వతహాగా నటులకి తట్టాలి.

ఆ సన్నివేశంలోనే సూర్యకాంతం- 'నోరు తెరవండి - తీపి చేస్తా,' అంటూండంగా, 'నీ ముందు నేనెప్పుడైనా నోరు విప్పానా...?' అని ఆమె డైలాగ్ పూర్తి కాకుండానే తనది చెప్పడం ఆయనకే చెల్లు.

ఇలాంటివి ఆ సినిమాలో చాలా ఉన్నాయి.

చివర్లో కూతురు సావిత్రితో కోర్టులో ధీటుగా వాదించే సన్నివేశంలో సావిత్రీ, యస్వీఆర్‌లని చూస్తే రెండు మేరు పర్వతాలు నటనలో ఢీకొంటున్నాయా అనిపిస్తుంది.

చిన్న చిన్న మేనరిజమ్స్ అంటే "ప్చ్" అంటూ పెదాలు విరవడమూ, మాటని బట్టీ, సందర్భాన్ని బట్టీ డైలాగులు విరవడమూ ఇవన్నీ ఆయన నటనకి పరా కాష్టలు.

సినిమాల్లో హీరోల కంటే కనిపించే కొద్దిసేప యినా ఎస్వీయారే ఎక్కువగా గుర్తుండిపోతాడు.

పాత్రని అవగాహన చేసుకొని నటించడంలో ఆయనది అందె వేసిన చెయ్యి.

"మీకు నచ్చిన నటులెవరని?" చాలా ఏళ్ల క్రితం బాపూగారిని కలిసినపుడు అడిగితే చాలామంది పేర్లు చెప్పారు. ఒక్క ఎస్వీయార్‌ని మినహాయించి.

"అదేంటండీ... ఈ జాబితాలో ఎస్వీయార్ పేరు లేదు...?" అనంటే, ఆయన నటుడు కాదు, నట రూపరాక్షసుడు అన్నారాయన.

అప్పుడే ఒక చిన్న సంఘటన కూడా చెప్పారు. బాపూ తీసిన సంపూర్ణ రామాయణంలో ఎస్వీయార్ రావణ పాత్రధారి.

రామ రావణ యుద్ధం ముందు కుంభకర్ణుణ్ణీ, కొడుకు మేఘదూతుణ్ణీ కోల్పోయినప్పుడు ఏకాంత గృహంలో రావణ విచార సన్నివేశం ఒకటుంది.

దాదాపు 8 నిమిషాల నిడివి ఆ సీను. చాలా

పెద్ద సీను. దానికోసం రెండు రోజులు షూటింగ్‌కి పెట్టుకున్నారు, ఎస్వీఆర్‌కి కుదరక.

ఆ రోజు షూటింగ్‌కి రావాల్సిన టైముకంటే గంటన్నర ఆలస్యంగా వచ్చారు. ఆ తరువాత మేకప్పు వగైరా. షూటింగ్ మొదలుపెట్టేసరికి రాత్రి అవుతుందని అనుకున్నారు.

లేదంటే మర్నాడు చెయ్యాల్సి ఉంది. ఎస్వీఆర్‌కి ఆ సన్నివేశం డైలాగులు ఇచ్చారు; వివరణ చేసి చెప్పారు. షూటింగ్ మొదలయ్యింది.

ఒక్క టేకులో మూడొంతులు సీను అయిపోయింది. మిగతాది ఇంకో అయిదు నిమిషాలు. సాయంత్రం అయిదుకల్లా ప్యాకప్.

చేతులెత్తి నమస్కరించడం మినహా ఏం చెయ్యగలం అన్నారు ఆ మహానటుడి గురించి చెబుతూ బాపు.

బంగారుపాప సినిమాలో రౌడీ పాత్ర నుండి ఒక బాధ్యత గల తండ్రిగా నటనలో చూపిన పరిణామం అనిర్వచనీయం. ఈ సినిమాలో బాధ, దుఃఖం, కరుణ చూపించిన సన్నివేశాలలో ఎస్వీఆర్ నటన కంట నీరు తెప్పిస్తుంది. ఎక్కడా మోతాదు మించని నటన. అన్నీ సమపాళ్లల్లో చూపిస్తాడు ఎస్వీఆర్.

అందుకే ఈ సినిమా అప్పట్లో రాష్ట్రపతి అవార్డు దక్కించుకుంది.

మంచి పొడగరి, దానికి తగ్గ భారీకాయం వుండడం వలన ప్రతినాయకుడి పాత్రలకి తీసుకునే వారు. పాతాళభైరవిలో మాంత్రికుడి వేషం కట్టే నాటికి ఆయన వయసు 32 ఏళ్లు.

కానీ సినిమాలో అలా కనపడరు. పాతాళ భైరవితో మంచి పేరు వచ్చింది. ఆ తరువాత వచ్చిన పాత్రలన్నీ వయసు మీరిన పాత్రలే! అలా అని ఎక్కడా నీరసపడలేదు. ఏ పాత్ర ఇచ్చినా కాదనకుండా చేశాడు. మిస్సమ్మ సినిమాలో జమీందారుగా వేషం వేశాడు. నిజానికి అది వయసు మళ్లిన పాత్ర. అయినా నటుడికి నటించడమే ప్రధానం అన్నట్లు అదీ చేసి మెప్పించాడు. పాతాళభైరవి తరువాత చండీరాణిలో మరలా ప్రచండుడిగా ప్రతినాయకుడి పాత్ర వేశాడు.





దేవదాసులో కూడా పాత్ర చిన్నదే. ఆ తరువాతా బాగా పేరొచ్చిన సినిమా బంగారుపాప. అందులో కోటయ్య పాత్ర బాగా నిడివి ఉన్న పాత్ర. మొదట్లో రౌడీగా ఉన్నా జమిందారు కొడుకు వదిలేసిన పాపని తెచ్చి పెంచుకుంటాడు. ఆ పాపని సాకే ప్రక్రియలోనే అతనిలో మార్పు వస్తుంది. ఈ సినిమాకి అప్పట్లో అవార్డు కూడా వచ్చింది.

ఆ తరువాత చాలా సినిమాల్లో వేసినా విపరీతమైన పేరొచ్చిన సినిమా మాయాబజార్! మాయాబజార్ సినిమాలో చాలామంది హీరోలు ఉన్నా నిజమైన హీరో ఘటోత్కచుడు మాత్రమే! సావిత్రి, రామారావు, నాగేశ్వరరావు లాంటి దిగ్గజాలు అద్భుత నటన కనబరిచినా ఎస్వీయార్ నటన ముందు ఎవరూ కనిపించరు. కొన్ని తరాలను అలరించిన సినిమా మాయాబజార్! ఇప్పటికీ ఈ సినిమా అజరామరం! ఆ తరువాత పౌరాణిక సినిమాల్లో ప్రతినాయకుడి పాత్రలన్నీ ఎస్వీఆర్వే. సతీ సావిత్రిలో యముడు, వినాయక చవితి సినిమాలో నరకాసురుడు, భూకైలాస్ సినిమాలో మాయసరుడు, చెంచులక్ష్మిలో హిరణ్యకశిపుడు- ఇలా ప్రతీ పౌరాణిక పాత్రలోనూ ఎస్వీఆర్ జీవించాడు. ఆ తరువాత బాగా పేరొచ్చిన మరో సినిమా హరిశ్చంద్ర.

కాటికాపరి సన్నివేశంలో ఎస్వీఆర్ నటన అమోఘం. ఆ పాత్రలో ఒదిగిపోయాడు.

కేవలం తెలుగు సినిమాలకే పరిమితం కాలేదు. అటు తమిళ సినిమాలు కూడా చాలానే చేశాడు. అక్కడా ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యంగా మాయాబజార్ సినిమా తమిళంలో కూడా విజయవంతంగా ఆడింది. ఎస్వీఆర్కి ఉత్తమ నటుడిగా రాష్ట్రపతి అవార్డు వచ్చింది అన్నై అనే తమిళ సినిమాకి. నిజానికి రెండు సినిమాలకి కలిపి అవార్డు ఇచ్చారు. ఆ మరో తమిళ సినిమా శారద.

ఆ తరువాత ఏడాది కూడా ఎస్వీఆర్కి అవార్డు వచ్చింది. అది తెలుగులో వచ్చిన నర్తనశాల సినిమాకి. అందులో కీచకుడిగా కనిపించింది కాసేపయినా, అతని నటన వలన సినిమా చివరి వరకూ గుర్తుంటాడు. ఈ నర్తనశాల సినిమాకే రష్యాలో అవార్డు వచ్చింది.

భక్త ప్రహ్లాద సినిమా 1967లో వచ్చింది. ఆ









సినిమాలో ఎస్వీఆర్‌ని చూస్తే హిరణ్యకశిపుడు ఇలాగే ఉండేవాడా అనిపిస్తుంది. ఒక పక్క పుత్ర ప్రేమ, మరో పక్క హరి ద్వేషం, తద్వారా క్రౌర్యం ఇవన్నీ ఆ పాత్రలో చేసి మెప్పించాడు.

ఆ తరువాత **1967**లో చదరంగం సినిమా తీశాడు. నిర్మాతా, దర్శకుడూ ఆయనే. వెను వెంటనే బాంధవ్యాలు సినిమా కూడా.

ఈ సినిమాలు ఓ మాదిరిగా నడిచినా బాంధవ్యాలు సినిమాకి ఉత్తమ నటుడిగా నంది అవార్డు వచ్చింది. అసలు భక్త ప్రహ్లాద సినిమాకి వస్తుం దనుకున్నారు. చదరంగం సినిమాక్కూడా ఉత్తమ చిత్రం అవార్డు వచ్చింది.

అరవైల్లో లక్ష్మీ నివాసం సినిమాలో 'ధనమేరా అన్నిటికీ మూలం...' పాటకి మంచి పేరొచ్చింది. ఆ పాటలో ఎస్వీఆర్ నటన చూసి ఆరుద్ర ప్రత్యేకంగా ఆయన ఇంటికి వెళ్లి అభినందించారట. సరిగ్గా అప్పుడే తెలుగులో క్రైమ్ సినిమాల హవా పెరిగింది. జగత్ జెట్టీలు, దెబ్బకుఠా దొంగలముఠా ఇలా పలు సినిమాల్లో విలన వేషాలు వేశాడు.

అప్పుడే బాపూ సంపూర్ణ రామాయణం వచ్చింది. అందులో ఎస్వీఆర్ కనిపించరు. రావణుడనే వాడు ఉంటే అచ్చం ఎస్వీఆర్‌లాగానే ఉంటాడేమో అనిపిస్తుంది. చివర్లో మేఘదూతుడు, కుంభకర్ణుడూ మరణించాక **8** నిమిషాల రావణుడి అంతర్మథనం సన్నివేశం ఉంటుంది. యూట్యూబులో ఉన్నాయి. చూస్తే ఆయనెంత గొప్ప నటుడో తెలుస్తుంది.

"ఎస్వీఆర్ గొప్ప నటుడే కానీ ఆయనతో వచ్చిన చిక్కేమిటంటే మిగతా నటుల నటనని మింగేస్తాడు. ఆయన ముందు ఎంత గొప్ప నటులైనా తేలిపోయి నట్లే కనిపిస్తారు. అందులో ఆయన తప్పులేదు, కానీ అదే జరుగుతుంది. ఎక్కడో సావిత్రి, ఎన్టీఆర్ నెగ్గు కొచ్చేవారు," అని దర్శకుడు బాపూ ఎస్వీఆర్ గురించి అన్నారు.

బాపు ఆ తరువాత సీతాకళ్యాణం సినిమా తీశారు. అప్పటికే ఎస్వీఆర్ పోయారు. కానీ ఆ షూటింగులో ఎస్వీఆర్‌ని తలవలని క్షణం లేదని చెప్పారు. ఒక నటుణ్ణి మహానటుడని ఇలాంటి సందర్భాల్లోనే స్మరించుకుంటారు. ముఖ్యంగా నటన లోతులు తెలిసిన దర్శకులు. పాండవ వనవాసం సినిమాలో ధుర్యోధనుడి పాత్ర, 'బానిసలకు అహం భావం తగదు' వంటి డైలాగులు ఇప్పటికీ పరిచయమే. ప్రతీ నటుడూ డైలాగులు బాగానే చెబుతారు. ఎక్కడ మాటలు విరవాలి, ఎక్కడ నొక్కి పెట్టాలీ, ఎక్కడ గట్టిగా చెప్పాలీ, తదనుగుణంగా ముఖంలో హావ భావాలు ఎలా పలికించాలీ ఇవన్నీ రాసినంత, చెప్పి నంత సులభం కాదు. అవన్నీ చిటెకలో చేయగలగడం

అందరికీ సాధ్యం కాదు. కేవలం ఎస్వీఆర్ వంటి ఇంటెలిజెంట్ నటులకి మాత్రమే సాధ్యం.

ఎస్వీయార్ నటన గురించి చెప్పుకోవాల్సి వస్తే కృష్ణ, ఎన్టీఆర్ నటించిన దేవుడు చేసిన మనుషులు కూడా చెప్పుకోవాలి.

ఆయన సోలో హీరోగా వచ్చిన కత్తుల రత్తయ్య సినిమా అప్పట్లో పెద్ద హిట్. హీరో కృష్ణ ఉన్నా, సినిమా అంతా రత్తయ్య చుట్టూనే తిరుగుతుంది.

ఎస్వీఆర్ నటించిన చివరి తెలుగు సినిమా యశోదాకృష్ణ. అందులో కంసుడిగా నటించాడు. ఆ సినిమా పూర్తవకుండానే గుండె పోటుతో మరణించాడు.

తెలుగు చిత్రసీమలో ఎంతోమంది నటులు వచ్చారు; వెళ్లారు. కానీ ఎస్వీయార్ లాంటి నటుడు అజరామరంగా నిలుస్తాడు. ఇప్పటికీ ఈయన సినిమాలు చూస్తే ఎవరీయన ఇంత గొప్పగా నటించాడు అని అనుకోకుండా ఉండలేరు, పరిచయం ఉన్నవాళ్లూ, లేనివాళ్లూ కూడా.

నటన విషయంలో ఆయన ఒక నిఘంటువు.



తెలుగులో చాలామంది మంచి నటులు వెండితెరమీద వెలిగారు. కానీ- ఎస్వీఆర్ స్థానం సినిమా స్కోపు. అంతకంటే పెద్దది ఏదైనా ఉంటే అదీ.

**-జి.ఎస్.**


COOLPHABETS.COM



We help kids learn their native alphabet through beautifully designed everyday objects

T-Shirts . Mugs . Totes . iPhone Cases . iPad Cases . Pillows . Posters

# వీడ్కోలు

కవిత్వానికి శ్వాస ఆత్మావలోకనం.

ఒక పద్యాన్ని ఒక సారి చదివి చుట్టేయ కూడదు. మామిడి తాండ్రలా చప్పరిస్తూ ఆస్వాదించాలి. అప్పుడే కవిత్వం రుచి తెలుస్తుంది.

అందుకే కవిత్వాన్ని అనుభవిస్తూ పైకి చదవాలి. వాక్యాలు నాలుక్కి చుట్టుకునేంతవరకూ. ఆఖరి పొర వరకూ అనుభూతి ఇంకేంత వరకూ.

మనిషి తన పుట్టుకమీద, బ్రతుకుమీద ఆత్మావలోకనం చేసుకోవడం సహజం. పోయాక వచ్చే బాధని కవిత్వ రూపంలో ప్రకటించడం చూస్తూనే ఉంటాం.

'వాడెళ్లిపోయాడు; పుంజీడు జ్ఞాపకాలూ, పిటికెడు వాక్యాలు వదిలేసి,' వంటి అనుభూతి కవిత్వం మనకి తెలుసు.

కానీ ఒక మనిషి పోయాకా, దేహం ఇంకా నేలమీద ఉన్నప్పుడు, ఈ నేలని వదల్లేక, పైకి వెళ్లలేక పడే ఆ ఆత్మ అవస్థని కవిత్వీకరించడం అరుదుగా చూస్తాం.

## వీడ్కోలు

### రవి వీరెల్లి

ముచ్చటించడానికి
వచ్చిన మిత్రులంతా
వీడ్కోలు చెప్పి
ఇప్పుడే వెళిపోయారు.

మంచాన్ని నిలబెట్టి
పెరట్లో పూలమొక్కలకి నీళ్లుపోసి
పలకను తుడిపేసి...

ఉడుకుతున్న అన్నం వాసన
ఇంకా మనసుకి వేలాడుతూ ఉండగానే

ప్రభూ!
ఇదిగో
వస్తున్నానుండు.

రవి వీరెల్లి కుందాపన పుస్తకంలో అలాంటి కవితొకటి:




ఇంకొక్క క్షణం ఆగి వస్తాను ఉండు. కనీసం ఈ అన్నం వాసనయినా పీల్చి.

ఎంత గొప్ప అనుభూతి?

మనం బ్రతికున్నాం కానీ, మనకీ అదే స్థితి రాబోతుంది.

వీడ్కోలు ఒకరి నుండి మరొకరికి. ప్రయాణం- ఒక చోటు నుండి మరో చోటికి. అంతే!

తేడా ఒక్కటే. ఆ స్థితిని మనం బ్రతికి అనుభవిస్తున్నాం- అనుభూతి తీరంలో, మెటా ఫిజికల్ స్థితిలో, ముఖ్యంగా కవిత్వం రూపంలో.

ఇలాంటి కవితలు నింపాదిగా చదవాలి. నిదానంగా నెమరు వేసుకోవాలి. అప్పుడే జీవిత పరమార్థం తెలుస్తుంది.

ఇంత మంచి కవి సమయాన్ని అందజేసిన రవి వీరెల్లికి అభినందనలు!

